వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 5 అక్టోబర్ 2023 16 పేజీలు



# ఆడపడుచులకు అన్నగా సీఎం కేసీఆర్



2లో..

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**పాలకుర్తి, అక్టోబరు 4 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఆడపడుచులకు అన్నగా ఉంటూ సీఎం కేసీఆర్ మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తూ ఉన్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని..

## 'పేట'లో కాంగ్రెస్....

# కుంపటి



- ఎవరికి వారే యమునా తీరే
- ఎమ్మెల్యే టికెట్ కోసం అధికంగా ఆశావాహులు
- అరూరికి ధీటైన నాయకుడి కోసం కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు
- అధిష్టానం పరిశీలనలో విద్యావేత్త జన్ను పరంజ్యోతి, మాజీ సీపీ కేఆర్ నాగరాజు
- కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల ప్రకటనలో ఆలస్యం,
- పార్టీ శ్రేణుల్లో అయోమయం




2లో...

**ఐనవోలు, ప్రభాతవార్త**

వర్దన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సొంత గూటిలో వేర్వేరు కుంపట్లు పెట్టినట్లు నాయకుల తీరుతో బహిర్గతం అయిందని పలువురు చర్చించు కుంటు న్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న ఆశావాహులతో పాటు వారి వర్గీయులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యహరిస్తున్నట్లు స్పష్ట మవుతుందనే వాదనలు వినవ స్తున్నాయి. ఈ సారి తెలంగాణలో కాంగ్రెస్...

- అధికారపార్టీలోనూ మొదలైన అవినీతి తంతు
- రాబంధుల్లా వాలిపోతున్నారు
- బంధులపై వసూళ్ళదందా
- దళిత, బలహీనవర్గాల రక్తం పీల్చేస్తున్నారు
- నిన్నటిదాకా ప్రతిపక్షం వంతు
- అంగట్లో సరుకుల్లా పథకాలే అమ్మేస్తున్నారు
- పేదోళ్ళ నుండి లక్షల్లో గుంజే ప్రయత్నాలు
- కమీషన్ల వేటలో కనికరం లేని నేతలు
- ఎన్నికల వేళ అక్రమాలు గోల..?

2 లో..



# రాక్షస... క్రీడ

2లో..

**వసూళ్ళల్లో పోటీపడుతున్న పార్టీలు**

**ప్రభాతవార్త ప్రతినిది, ములుగుజిల్లా**

రాజకీయం మాటున ఆడుతున్న రాక్షస క్రీడలో పేదోడు నలిగి పోతున్నాడు.ప్రభుత్వ పథ కాలను గుండుగుత్తగా అమ్మే సుకుం టున్న నేతల అమానుషమైన తీరుతో పైసలు ఉంటేనే పథకాలు దరిజేరే పరిస్థితి వచ్చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టామని చెప్పుకుంటూ వస్తున్న దళిత,బిసిబంధు పథకాలు రాజకీయ దళారీలచేతుల్లో పడి అడ్డదారిలో పయనిస్తున్న దుస్థితి నెలకొంది. పేద దళిత,బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడున్నామని ఊదరగొట్టే ప్రభుత్వపెద్దలు ఆయా పథకాలు అర్హులకు సజావుగా అందుతున్నాయా..లేదా.?అనే విషయంపై మాత్రం దృష్టి పెట్టడంలేదు.దీంతో ఆయా పథకాలను అంగట్లో సరుకులు అమ్మినట్లుగా నేతలు అమ్మేసుకుంటున్నారు.ప్రభుత్వ పథకాలు అందాలంటే ముందస్తుగానే నేతలకు లక్షల్లో సమర్పించుకునే అడ్డదారి వ్యవహారాలు చోటుచేసుకుంటున్నాయి.ముఖ్యంగా అత్యంతపేదలకోసం ప్రవేశపెట్టిన దళితబంధు,బిసిబంధులాంటి పథకాలు ప్రస్తుతం రాజకీయ అవినీతి పరుల చేతుల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి. దళితబంధు పేరుతో లక్షల్లో గడించేయాలని రాజకీయదళారులు కంకణం కట్టుకున్నారు.అందుల్లో భాగంగానే నియోజకవర్గాల్లో ఏపార్టీ ఎంఎల్ఏ ఐతే ప్రాతినిధ్యం వహిస్తుంటారో ఆపార్టీ నేతలు ఈ పథకాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా వసూళ్ళకు పాల్పడుతున్న పరిస్థితి ఉంది.వసూళ్ళ వ్యవహారంలో అధికారపక్షమా.. ప్రతిపక్షమా అనే తేడాలేకుంగా నేతలు పోటీపడుతున్నారు.ఇక్కడ మానవతా విలువలు పూర్తిగా విస్మరించి నాయకులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలుకు దారితీస్తోంది...

## కలం కంట

# కన్నీరు



2లో..

- ఇండ్ల స్థలాల జాబితాలో సీనియర్లకు మొండిచేయి
- పాపం మూటగట్టుకున్న పౌరసరఫరాల శాఖ

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

అధికారుల కుట్రల సాక్షిగా కలం కన్నీరు పెడుతుంది. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ళస్థలాలు కేటాయిస్తున్న వేళ ఓ కీలక అధికారి కిరికిరి అర్హుల శాపంగా మారింది. ఇళ్ళపట్టాల జాబితాలో సీనియర్ జర్నలిస్టులకుచోటు దక్కకపోవడం వేనుక పౌరసరఫరాల శాఖ ప్రమేయం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.. ఈ పాపంలో పలువురు సీనియర్ జర్నలిస్టుల పాత్ర కుడా ఉన్నట్లు తెలుస్తుండడం యావత్ పాత్రికేయులను దిగ్భాంతికి గురిచేస్తుంది.

## ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక

# బతుకమ్మ



8లో..



- మంత్రి దయాకర్ రావు
- రూ.354 కోట్లతో బతుకమ్మ చీరలు

**తొర్రూరు,తొర్రూరు రూరల్,అక్టోబర్ 04,ప్రభాతవార్త**

ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని,ఈ పండుగకు కానుకగా సీఎం కేసీఆర్ చీరలు అందిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి

# 'పేట'లో కాంగ్రెస్ కుంపటి

ఐనవోలు,ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** కోకపోవడంతో పాటు వేర్వేరు కుంపట్లు పెట్టడంతో తేట తెల్లనైందని ఇక్కడ నాయకుల మధ్య లోపించిన సమన్వ యమే అందుకు నిదర్శమని బహిర్గ తంగా చర్చించు కుంటు న్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా ఏకతాటిపై వస్తే అధికార పార్టీకి గెలుపు నల్లేరు నడకే అని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఆరు గ్యారంటీల మేని ఫెస్టోను విడుదల చేయడంతో కాంగ్రెస్ పార్టీ నుండి అశానుభావులు మాజీ సీపీ,కాంగ్రెస్ నాయకులు కేఆర్ నాగరాజు,విద్యా వేత్త జన్ను పరంజ్యోతి, నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్, ఇదే నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు



నరుకుడు వెంకటయ్య ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశిస్తు న్నారు. కేఆర్ నాగరాజు, జన్ను పరం జ్యోతిలు ఎవరికి వారే వేర్వేరుగా ఆయా మండలాల్లో తమ తమ వర్గీయులతో కలిసి ప్రచారం విస్తృతం చేస్తునా న్నరు. కాగాఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న నాయకులు వేర్వేరుగా తమ ఫోటోలతో కాం గ్రెస్ ఆరు గ్యారంటీల మేనిఫె స్టోతో కూడిన వాల్ పోస్టర్లు మండలాల్లో దర్శన మిస్తున్నాయి. వర్ధన్నపేట కాంగ్రెస్ నుండి ఆశానుభావులు అధికంగా ఉండడంతో అరూరికి దీటైన నాయకుడిని బరిలో దించాలని మాజీ సీపీ కేఆర్ నాగరాజు, విద్యావేత్త జన్ను పరంజ్యోతి పేర్లు అధిష్టానం పరిశీలనలో ఉన్నట్లు విశ్వస నీయ సమాచారం. ఎమ్మెల్యే అభ్యర్థిని అధిష్టానం ఎవరిని ప్రకటించిన వారి గెలుపు కోసం పని చేస్తామని మరొకొందరు పార్టీ శ్రేణులు తమ అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడంతో కాంగ్రెస్ ఇంకా అభ్యర్థుల ప్రకటనలో ఆలస్యం కాగా ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ వస్తుందోనని పార్టీ శ్రేణులు అయోమయంలో ఉన్నారు. బిజెపి పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే, బిజెపి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్‌కు ఎమ్మెల్యే టికెట్ వచ్చే అవకాశలు మెండుగా ఉన్నాయి. కాగా బిజెపి పార్టీలో సైతం నాయకుల మధ్య సమన్వయ లోపం లేకపోలేదని గత సందర్భాలు బట్టి చెప్పకనే చెప్పవచ్చు.

# ఆడపడుచులకు అన్నగా సీఎం కేసీఆర్

పాలకుర్తి, అక్టోబరు 4 ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** రాష్ట్రంలోని ఆడపడుచులకు అన్నగా ఉంటూ సీఎం కేసీఆర్ మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తూ ఉన్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలు కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజల పండుగలను ప్రభుత్వమే చేసి కొత్త సంప్రదాయాన్ని తెలంగాణ రాష్ట్రం వచ్చాక మొదలుపెట్టారని అన్నారు. బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటున్నామని ప్రతి ఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులు అందరికి ఇంట్లో పెద్దకొడుకుగా సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కోటికిపైగా మందికి బతుకమ్మ చీరలు అందుతున్నాయని, ఈసంవత్సరం విభిన్న డిజైన్లు ఆకర్షనీయమైన రంగులలో చీరలు నేయించామని ఆయన అన్నారు. బతుకమ్మచీరల కార్యక్రమంతో నేతన్న జీవితాల్లో వెలుగులు, చేతినిండా పని దొరుకుతుందని ఆయన చెప్పారు. ఈసారి కోటిమంది తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ కానుక ఇవ్వడంపట్ల కేసీఆర్ కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం అమలు కావడం లేదని, పండుగకు బట్టలు ఇచ్చే సీఎం కేసీఆర్‌ను మరిచిపోదామా.. సీఎం కేసీఆర్‌ను మరోసారి అధికారంలోకి తీసుకరావాలని అన్నారు. నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ సహాయంతో అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచినట్లు చెప్పారు. అన్నివర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇండ్ల పట్టాల పంపిణిలో వర్కింగ్ జర్నలిస్ట్‌లకు తీవ్ర అన్యాయం

మొదటి పేజి తరువాయి :

**-అర్హతలేని జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు**

**-సీనియారిటిని పరిగణలోకి తీసుకోని అధికారులు**

**-ప్రభుత్వ ఉద్యోగం ఉన్న కుటుంబాలకు ఇళ్లపట్టాలు**

**-ఎంపికలో కీలకసూత్రదారి డిపిఆర్‌వో**

మహబూబాబాద్, అక్టోబర్04, ప్రభాతవార్త

జిల్లాలో ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి రాత్రనక.. పగలనకా.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వార ధులుగా ఎన్నో అవాంతరాలను ఎదుర్కొంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందున్న జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగింది. జర్నలిజం అంటే ఎంటో తెలియని వారికి ఇళ్లను కేటాయించి వ్యయప్రయాసలకోర్చి ఎన్నో ఏండ్లుగా జర్నలిజంలో కొనసాగుతున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయానికి గురిచేసిన డిపిఆర్‌వో. తమ ఉనికిని కాపాడుకోవడం కోసం జర్నలిజం ముసుగులో ఉన్న కొంతమంది చెప్పుడు మాటలతో అధికారులు ఎలాంటి అర్హతలేని సుమారు 20మంది జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. దీంతో నిజమైన వర్కింగ్ జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోయారు. కమిటీల పేరుతో కాలయాపన చేసి వర్కింగ్ జర్నలిస్టులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే వారి మనోబిష్టం మేరకు సొంత నిర్ణయాలతో జర్నలిస్టులను ఎంపిక చేశారు. దీంతో నిజమైన అర్హత ఉన్న జర్నలిస్టులు మనోవేదనకు గురవుతున్నారు. కొంతమంది వల్ల నిజమైన వర్కింగ్ జర్నలిస్టులు ఇకముందు ప్రజా సమస్యలను వెలికితీయడంలో ముందుంటారా..? ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ నిజానిజాలు పరిశీలించి తీవ్రంగా నష్టపోయిన వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

**-పున:పరిశీలన చేసి వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయంచేయాలి:బాల్నె సుమన్**



మహబూబాబాద్ జిల్లాలోని వర్కింగ్ జర్న లిస్టులకు తెలం గాణ ఏర్పడి నప్పటి నుండి ఎదురు చూస్తున్న వారి చిరకాల కోరిక అయిన టువంటి డబుల్ బెడ్‌రూం ఇళ్లను గాంధీ జయంతి నాడు ప్రక టించడం హర్ష ణీయం. అందులో నిజ మైన వర్కింగ్ జర్న లిస్టుల పేర్లు లేక పోవడం తెలంగాణ కోసం పోరాడిన, కరో నాలో ప్రాణాలకు తెగించి పోరాడిన జర్న లిస్టులకు మనోవేధనగానె మిగిలిపోయింది. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు పరిశీలించి నిజమైన జర్న లిస్టులకు న్యాయం చేకూర్చాలని కోరుతున్నాం.

# రాక్షసక్రీడ

ప్రభాతవార్త ప్రతినిధి/ములుగుజిల్లా

**మొదటి పేజి తరువాయి :** చేపడున్నామని ఊదరగొట్టే ప్రభు త్వపెద్దలు ఆయా పథకాలు అర్హులకు సజావుగా అందుతున్నాయా.. లేదా.?అనే విషయంపై మాత్రం దృష్టి పెట్టడంలేదు. దీంతో ఆయా పథకాలను అంగట్లో సరుకులు అమ్మి నట్లుగా నేతలు అమ్మేసు కుంటున్నారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే ముందస్తుగానే నేతలకు లక్షల్లో సమర్పించుకునే అడ్డదారి వ్యవహారాలు చోటు చేసు కుంటు న్నాయి. ముఖ్యంగా అత్యం తపేదల కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు, బిసిబంధులాంటి పథకాలు ప్రస్తుతం రాజకీయ అవినీతి పరులచేతుల్లో చిక్కి విలవిలలా డుతున్నాయి.

**వసూళ్ళల్లో పోటీపడుతున్నపార్టీలుః**

దళితబంధు పేరుతో లక్షల్లో గడించేయాలని రాజకీయ దళారులు కంకణం కట్టుకున్నారు. అందుల్లో భాగంగానే నియోజకవర్గాల్లో ఏపార్టీ ఎంఎల్ఏ ఐతే ప్రాతినిధ్యం వహిస్తుంటారో ఆపార్టీ నేతలు ఈ పథకాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా వసూళ్ళకు పాల్పడుతున్న పరిస్థితి ఉంది. వసూళ్ళ వ్యవహారంలో అధికారపక్షమా.. ప్రతిపక్షమా అనే తేడాలేకుంగా నేతలు పోటీపడుతున్నారు. ఇక్కడ మానవతా విలువలు పూర్తిగా విస్మరించి నాయకులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలుకు దారితీస్తోంది.

**భద్రాచలం నియోజకవర్గంలో భారీ కలెక్షన్స్‌ః**

దళితబంధు పేరుచెప్పి భద్రాచలం నియోజక వర్గంలో ప్రతిపక్ష,అధికారపక్షనేతలు పోటీపడి వసూళ్ళవేట సాగిస్తున్నారు. ప్రతిపక్ష ఎంఎల్ఏ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో ఆపార్టీకి చెందిన కొందరు నాయకులు మండలాలవారీగా లబ్దిదారుల నుండి రూ.1లక్షనుండి రూ.3లక్షల వరకూ వసూళ్ళు చేసారనే ఆరోపణలు వచ్చాయి. దళితబంధు పేరుతో హస్తంనేతలు నియోజకవర్గం వ్యాప్తంగా కోట్లల్లో వసూళ్ళు చేసి క్యాటగిరీల వారీగా పంచుకున్నారనేది ప్రధానమైన విమర్శ. పథకం ద్వారా లబ్దిదారులకు లబ్ది చేకూరక ముందే ముంద స్తుగానే నేతలు వసూళ్ళ కుపాల్పడి పంపకాలు చేసేసుకున్నారట. అయితే ప్రతిపక్షం ప్రతిపాదించిన లబ్దిదారులకు ఇంకా దళితబంధు రాకపోవడంతో ఆపార్టీకి చెడ్డపేరు తెచ్చిందనే చెప్పాలి. మేమేం తక్కువకాదుః నిన్న,మొన్నట వరకూ ప్రతిపక్షం దళిత బంధుపేరుతో కోట్లల్లో వసూళ్ళు చేసారని రాబోయే ఎన్నికల్లో తమకు అదే ప్రచార అస్త్రంగా ప్రచారం చేసుకుంటూ వస్తున్న అధికారపార్టీ నేతలు ప్రస్తుతం అదే దళితబంధు పేరుతో వసూళ్ళకు శ్రీకారం చుట్టడం విమర్శలకు దారితీస్తోంది. భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ ఎంఎల్ఏ ప్రాతినిధ్యం వహిస్తుండటంతో లబ్దిదారుల ఎంపికలో ఆపార్టీ వారికే ప్రాధాన్యత కల్పించ డంతో అధికారపార్టీలో నిరసనలు వ్యక్తమై య్యాయి. ఈ నేపథ్యంలో పార్టీ క్యాడర్‌లో వెలుగు చూస్తున్న వ్యతిరేకతను నియంత్రించే దిశగా అధికా రపార్టీసైతం కొందరికి దళితబంధు ఇప్పించే దిశగా చేసిన ప్రయత్నాలు సఫలం అయ్యాయి. నియోజకవర్గానికి ప్రత్యేకంగా మంజూరి అయిన దళితబంధుకు సంబందించి అధికారపార్టీకి చెందిన లబ్దదారుల ఎంపిక ఆయా పార్టీ ముఖ్యనేతల కనుసన్నలలోనే జరిగాయి. ఈ క్రమంలో భద్రాచలం నియోజకవర్గంలోని వివిద మండలాలల్లో అధికారపార్టీకి చెందిన నేతలు కొందరు ప్రతిపక్షంనేతలకు పోటీగా వసూళ్ళకు శ్రీకారం చుట్టడం చర్చనీయాంశంగా మారింది. అధికారపార్టీ నేతలు సైతం దళితబంధు పేరుతో చేస్తున్న వసూళ్ళు వ్యవహారం ఆపార్టీలో కూడా వివా దాలకు కారణం అవుతోంది. ఈసారి ఎలాగైనా భద్రాద్రిలో పాగావేసి ఎంఎల్ఏ గెలిచితీ రాలనే లక్ష్యంతో ముందుకు వెలుతున్న గులాబీ గూటిలో అడ్డదారిలో వసూళ్ళ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్న నేతలవల్ల నష్టంవాటిల్లే అవకాశాలు ఉన్నాయనే ఆవేదన కారుపార్టీ క్యాడర్లో వ్యక్తంఅవుతోంది. ఇటీవలె భద్రాచలంలో కెటిఆర్ పర్యటన ఖరారై. అనివార్యకారణాలతో రద్దైన రోజున భద్రాద్రి కేంద్రంగా ఆపార్టీ ప్రముఖుల సమక్షంలో దళితబంధు కేటాయింపులకు సంబందించిన పంపకాలపై పెద్దఎత్తున్న గొడవలు సైతం జరిగాయి. అయితే దళితబంధు పేరుచెప్పి వివిద మండలాల్లో వసూళ్ళుమొదలెట్టిన నేతల వ్యవహారం వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో అధికారపార్టీలో ఇదిపెద్దరచ్చకే దారితీస్తోంది. మరి బిఆర్ఎస్‌పార్టీ జిల్లాఅధ్యక్షులు, భద్రాచలం నియోజకవర్గం ఇన్‌చార్జిలు అక్రమవసూళ్ళ వ్యవహారాల ఆరోపణలపై ఎలా స్పందిస్తారో..?చూడాలి.

# అమానుషం

**అప్పుడే పుట్టిన బిడ్డను పోదల్లో వదిలి వెళ్ళిన దుర్మార్గులు**

**స్దానికులు గమనించి ఆసుపత్రికి చేరవేత**

వెంకటాపురం(నూగూరు),అక్టోబర్04,ప్రభాతవార్త:



మండల పరిధిలోని స్దానిక పాత్రాపురంలో మానవతం మంట కలిసే మతృత్వంకి మంటకలిపే సంఘటన భుధవారం నాడు చోటు చేసుకుంది పది నెలలు మోసి కని పెంచాల్సిన వాళ్ళే బరువు అనుకున్నారు ఎమో అభం శుభం తెలియని అప్పుడే పుట్టి తడి కుడా అరని ఆడకుతురిని పుట్టగానే పోదల వద్ద పారవేసిన సంఘటన వెలుగు చూసింది. సాయంత్రం సమయంలో గుర్తుతెలిమని వ్యక్తులు అప్పుడే పుట్టిన ఆడశిశువుని స్దానిక పాత్రాపురంలోని స్టోర్ సమీపంలో వదిలివేయడంతో స్దానికులు గుర్తించి పోలీసులకి సమాచారం అందించారు దీనితో స్దానికుల సమాచారంతో అబిడ్డను ప్దానిక ప్రభుత్వవైద్యశాలకి తరలించగా ఆశిశువు ప్రాణాలతో ఉండగా ప్రాధమిక చికిత్సం అందించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం ఏటూర్‌నాగరం వైద్యశాలకి తరలించారు అక్కడ చికిత్స అందించిన వైద్యులు శిశువుకి ఎటువంటి ప్రాణాహాని లేదని కాని తలవద్ద గాయం కావడంతో మొరుగైన వైద్యం కోసం వరంగల్ తరటించాలాలని నిర్ణయించడంతో అక్కడి చెరుకున్న ఐసిడిఎస్ అధికారులకి ఆశిశువుని అందజేశారు మెరుగైన వైద్యంకోసం వరంగల్ తరలించారు. మారుమాల ప్రాతం అయిన ఇటువంటి ప్రాతంలో అమ్మ తనానికే మచ్చ తెచ్చె ఇటువంటి సంఘటన జరగటంతో పలువులరు చర్చానీయాశంగా చర్చించుకున్నారు ముక్కుపసలుఅరాని చిన్నారిని చెట్లపోదల్లో వదలటం పట్ల అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిశువుకి ప్రాణాపాయం తప్పడంతో వారి తప్పుని సరిదిద్దుకోని తల్లివడిని చేరితే బగుండును అని పలువురు కోరుకుంటున్నారు. అనాగరిత సమజంలో జరగాల్సిన సంఘటనలు ఇటువంటి పల్లెల్లో వెలుగు చూడడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తు చిన్నారి క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నారు.



# క్రీడలలో గెలుపు, ఓటమిలు సహజం



**రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రతిభ కనబరచాలి**

**ఎమ్మెల్యే సీతక్క**

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** 67 వ జిల్లా స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలు స్థానిక జెడ్సిహెచ్ఎస్ క్రీడా మైదానంలో నిర్వహించిన క్రీడలకు ముగింపు సందర్భంగా బుధవారం ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరైనారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటమిలు సహజమని, విజేతలు రాష్ట్ర స్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాక్షించారు. అనంతరం క్రీడలలో విజేతలైన జట్లను అధికారులు ప్రకటించారు. అండర్ 14 ఖో ఖో బాలురు విభాగంలో మొదటి బహుమతి ఏటూర్‌నాగారం, ద్వితీయ బహుమతి తాడ్వాయి, అండర్ 14బాలికల ఖో ఖో విభాగంలో ప్రథమ బహుమతి తాడ్వాయి, ద్వితీయ బహుమతి గోవిందరావుపేట్, అండర్ 17 బాలుర ఖో ఖో విభాగంలో ప్రథమ బహుమతి ఏటూర్‌నాగారం, ద్వితీయ బహుమతి ములుగు, అండర్ 17 బాలికల ఖో ఖో విభాగంలో మొదటి బహుమతి తాడ్వాయి, రెండవ బహుమతి గోవిందరావుపేట్, అండర్ 14 వాలీబాల్ బాలుర విభాగంలో మొదటి బహుమతి ఏటూర్‌నాగారం, ద్వితీయ బహుమతి నూగూర్ వెంకటాపూర్; అండర్ 14 బాలికల వాలీబాల్ విభాగంలో మొదటి బహుమతి ములుగు, రెండవ బహుమతి ములుగు వెంకటాపూర్, అండర్ 17 వాలీబాల్ బాలికల విభాగంలో తాడ్వాయికి మొదటి బహుమతి, వెంకటాపూర్ ములుగుకు ద్వితీయ బహుమతి, అండర్ 17 వాలీబాల్ బాలుర విభాగంలో ఏటూర్‌నాగారం మొదటి బహుమతి, మంగపేట క్రీడా కారులకు ద్వితీయ బహుమతులు కైవశం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పీడి లు, పీఈటీలు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** స్థానిక ఎంపిడివో కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరలను బుధవారం మహిళలకు ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పంపిణీ చేశారు. అలాగే స్పోర్ట్స్ కిట్లను సర్పంచ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ తెలంగాణ ఆడ బిడ్డలకు ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. యువతకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి వారికి క్రీడలకు సంబంధించిన కిట్లను అందిస్తున్నారని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ దేవానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అనంతరం తహసీల్దార్ సంధ్యారాణి మాట్లాడుతూ ఏటూర్‌నాగారం మండలానికి 11,244 బతుకమ్మ చీరలను వివిధ డీలర్ షాపులకు అందజేయడం జరిగిందని త్వరలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎంపిడిఓ కుమార్ మాట్లాడుతూ మండలంలోని 25 క్రీడా ప్రాంగణాలకు 25 క్రీడా కిట్లను సంబంధిత సర్పంచ్‌లకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంతటి విజయ నాగరాజు, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ఎంపిటిసీలు కుమ్మరి స్వప్న చంద్రబాబు, కోట నర్సింహులు, జాడి లక్ష్మీ నారాయణ, గుడ్ల శ్రీలత దేవేందర్, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.



## పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

**నస్పూర్, ప్రభాతవార్త**

ఎరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ పునరద్భవీకరణ కోసం శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలోని సిఈఆర్ క్లబ్‌లో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు, భ్రావిత గ్రామాల యువకులు, ప్రజాప్రతినిధులు, పర్యావరణ సామాజిక వేత్తలు, కార్మిక సంఘాల నాయులు తదితరులు పాల్గొని పలు సమస్యలు వివరించారు. ఆర్కే-న్యూటెక్ గని 327,40 హెక్టర్ల విస్తీర్ణంలో 983లో ప్రారంభమై ప్రతి సంవత్సరం 0.33 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధిస్తుంది. గనిలో ప్రస్తుతం ఎస్.డిఎల్ యంత్రాలు ఉపయోగించి సెమీ మెకనైజేషన్ టెక్నాలజీ ద్వారా కేవింగ్ విధానంలో బోర్డు, పిల్లర్ పద్దతిలో నిర్వహించబడుతుంది. పునర్‌ద్భవీకరణలో ఎటువంటి ఇబ్బందులు లేవని, ప్రజలకు తాగడానకిఇ శుద్ద నీటిని అందించాలని, ఆర్కే-6గని సమీపంలో స్మశనవాటిక గతంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఇప్పటి వరకు ఎటువంటి పురోగతి లేదని, ఆర్‌ఓ ప్లాట్లు ఇంకా కాలనీల్లో ఏర్పాటు చేయాలని, వేల సంఖ్యలో కార్మికులు ఉన్న శ్రీరాంపూర్ ఏరియాలోని ప్రగతి స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ˆహ పరిధిలోని వీలైనంత త్వరలో పరిష్కరిసానతమని శ్రీరాంపూర్ జియం. బి.సంజీవ రెడ్డి తెలిపారు. ఈ కార్యమ్రంలో మంచిరానయల అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారి లక్ష్మణ్ ప్రసాద్, పర్యావరణ జియం గణపతి, అదనపు జీయం శ్రీనివాస్, రవికిరణ్, ఎస్‌టుజియం రఘుకుమార్, డజీఎంలు, ఎజెంట్లు, మేనేజర్లు, సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకుల ఎంపిక

**మందమర్రి, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియాలోని సింగరేణి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక ఎల్లందు క్లబ్‌లో నూతనంగా ప్రాంభించబోవు వృత్తి శిక్షణ కోర్సులు(టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్) శిక్షకుల కొరకు ఇంటర్వ్యూలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌టుఓజియం రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అన్ని కోర్సులకు 32 మంది దరఖాస్తు చేసుకోగా, 29 మంది ఇంటర్వ్యూకు హాజరు కాగా, 03గైర్హాజరు అయ్యారు. వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించడానికి హైదరాబాద్ నుండి సింగరేణి సేవా సమితి కో-ఆర్డినేటర్ శివకుమార్, (హైదరాబాద్), రాజశేఖర్ హాజరయ్యారు.

## కేటీఆర్ నిర్మల్ పర్యటనతో కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు అరెస్ట్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

గుండంపల్లిలోని కాళేశ్వరం ప్యాకేజీ 27 అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టును పూర్తికాని ప్రాజెక్టును ఎలా ప్రారంభిస్తారని కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు అన్నారు. బుధవారం నిర్మల్‌లో కేటీఆర్ పర్యటన సందర్భంగా శ్రీహరిరావును పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారకు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ దిలావర్‌పూర్ మండల కేంద్రంలో పచ్చని పంట పొలల మధ్యలో విష వాయువులను వెలువరించి ప్రజల ప్రాణాలకు పచ్చటి పంటపొలాలకు హానికలిగించే ఇథనాల్ ప్రాజెక్టును రద్దు చేయాలని అడిగేందుకు వెళ్లిన నాయకులను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. అలాగే నిర్మల్ మున్సిపాలిటీలో అన్యాయంగా, అక్రమంగా 42 ఉద్యోగాలను అమ్ముకున్నారని తెలిసినప్పటికినీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిపైన చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు అని రాష్ట్ర మంత్రి కేటీ రామారావుని అడిగేందుకు ప్రశ్నించినందుకు వెళ్లిన నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీహరిరావుని, ఇతర కాంగ్రెస్ నాయకులను పోలీసులు అక్రమంగా, అన్యాయంగా అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.

## రాష్ట్రాన్ని దోచుకోవడంలో బీఆర్ఎస్ బీజీగా ఉంది

– మోహన్‌రావు పటేల్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

పల్లె పల్లెకు బీజేపీ, గడప గడపకు మోహన్‌రావు పటేల్ కార్యక్రమం సందర్భంగా బుధవారం రోజు బోరేగావ్, హంపోలి కె, హస్గుల్ గ్రామాలలో బీజేపీ నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్ పర్యటించి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యావత్ తెలంగాణ ప్రజలు కష్టాల్లో , ఇబ్బందుల్లో ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం మన సొమ్మును దోచుకునే పనిలో పడ్డారు. తెలంగాణను డల్లాస్ చేస్తా అని చెప్పి ఖజానాను కల్లాస్ చేస్తున్నారన్నారు. తెలంగాణలో కారు సర్కారుకు కాలం చెల్లిందని, రాబోయేది మన బీజేపీ ప్రభుత్వమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ పెద్దలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీజేవైఎం నాయకులు, యువకులు, బీజేపీ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**కేసముద్రం రూరల్, అక్టోబర్04, ప్రభాతవార్త**



మండలంలోని కోరు కొండపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రాంబాయి తల్లి బుధవారం మృతి చెందగా కేస ముద్రం ఎంపిపి ఓలం చంద్ర మోహన్, మండలపార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్‌లు ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్, అనుమాండ్ల ఉప్పల్‌రెడ్డి, పనికరి కొమురయ్య, అనిల్, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్టు అధికారులు కల్లేదారులు కలిసి కాజేసిన తునికాకు బోనస్ డబ్బులు రికవరీ చేయాలి



**కొత్తగూడ అక్టోబర్ 4 ప్రభాతవార్త**

ఫారెస్టు అధికారులు కల్తే్దారులు కుమ్మకై కాజేసిన తుని కాకు కూలీల బోనస్ డబ్బులను రికవరీ చేసి గోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈనెల 9న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంత చేయాలని బుధవారం మండల కేంద్రంలోని పాలడుగు క్రిష్ణ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరంచారు. 2016 నుండి 2022 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన తునికాకు బోనస్ డబ్బులను ఆకు సేకరించిన కూలీలకు రాకుండా వాటిని దారి మళ్లించి ఫారెస్టు ఆధికారులు కల్లేదారులు కుమ్మకై దిగమింగారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి శ్రీశైలం అన్నారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, జీవన్, నర్సయ్య, రాంబాబు, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు దమ్ముంటే కాకతీయ యూనివర్సిటీలో పర్యటించాలి

### రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి

**హన్మకొండ,ప్రభాతవార్త**



వరంగల్‌కు వస్తున్న మంత్రి కేటీఆర్‌కు దమ్ముంటే కాకతీయ యూనివర్సిటీలో పర్యటించాలని రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి బుధవారం ప్రకటన విడుదల చేశారు. వరంగల్‌కు మోడీ ఎం ఇచ్చారో, మీరేం ఇచ్చారో తేల్చుకునేందుకు చర ్చకు సిద్ధామా అని పేర్కొ న్నారు. మీ ఎమ్మెల్యేలు చర్చ అంటే పారిపోతున్నార న్నారు. మున్సిపల్ మంత్రిగా మీరైనా సిద్ధమా అని ప్రకటన ద్వారా సవాల్ చేశారు. ఈ సారైనా ఇళ్ల పట్టాలు పూర్తిగా ఇవ్వాలని బాలసముద్రం దగ్గర నిర్మించి సిద్ధంగా ఉన్న కొన్నిడబుల్‌బెడ్ రూం ఇళ్లైనా అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. కేటీఆర్ వరంగల్ వచ్చిన ప్రతి సారి రాజకీయ ప్రసంగాలు తప్ప ఓరుగల్లు పట్టి పీడిస్తున్నసమస్యలకు పరిషా ్కరం చూపడం లేదని అన్నారు. పది లక్షల మంది నివసించే వరంగల్‌కు ఒక డంపింగ్ యార్డు సరిగ్గా లేదన్నారు. ఇంకా 50ఏళ్ల నాటి మాస్టర్ ప్లాన్‌నే వాడుతున్నారని ప్రకటన ద్వారా విమర్శించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల పారిశుద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. శాఖ పరిధిలోనిసమస్యలన్నీ గాలికి వదిలేసి తన గొప్పలు వాళ్ల నాన్న గొప్పలు చెప్పుకుంటూ గప్పాలు కొట్టుకుంటూ పర్యటనలు చేస్తారన్నారు. మున్సిపల్ మంత్రిగా కంటే జిల్లాలపర్యాటక మంత్రి ఇంగ్లీష్ టూటర్ మంత్రి అంటే బాగుంటుందని విమర్శిం చారు. ప్రధాని మోడీని టార్గెట్ చేసి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

## జన్నారంలో కొనసాగుతున్న దీక్షల పరంపర పట్టించుకునే వారేరి



జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండల కేంద్రంలో దీక్షల పరంపర కొనసాగుతుంది పట్టించుకునేవారు లేకపోవడం బాధాకరం బంగారు తెలంగాణ అంటే ఇదేనా అని మండల ప్రజలు ప్రభుత్వాన్ని అధికార పార్టీని ప్రశ్నిస్తున్నారు. జన్నారం మండల కేంద్రంలో మండలానికి 132 సబ్‌స్టేషన్ అటవీశాఖ వారి నిబంధనల నుండి మండల ప్రజలకు విముక్తి కలిగించాలని డిమాండ్ చేస్తూ సామజిక పోరాట సమితి ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త శ్రీరాముల భూమా చారి చేస్తున్న నిరాహార దీక్ష 33రోజులు అవుతుందని అదేవిధంగా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న దీక్ష 20రోజులు దాటింది. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న దీక్ష ఏడవ రోజుకు చేరింది మండల కేంద్రంలో ఇంత నిరసన దీక్షలు జరుగుతున్న అధికార పార్టీ కానీ ప్రజాప్రతినిధులు కానీ అధికారులు కానీ ఎవరు పట్టించుకోకపోవడంతో బంగారు తెలంగాణ అంటే ఇదేనా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్మికులు మాట్లాడుతూ ఎంతో కాలంగా అనేక సమసనయలతో చాలీచాలని జీతభత్యాలతో మధ్యాహ్న భోజనం పిల్లలకు ఎటువంటి ఇబ్బంది పడకుండా చూస్తున్నామని అయినా మా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎన్నడూ పట్టించుకోవడంలేదని ఈ సమస్య ఇలాగే ఉండగా అల్పాహార పథకం పేరట మమ్మల్ని ఇంకా ఇబ్బందుల పాలు చేసే ప్రయత్నం జరుగుతుందని ప్రభుత్వం ఇసుకనైన అలోచించి మా సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నస్పూర్, ప్రభాతవార్త

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే దివాకర్ రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. బుధవారం వార్డు కౌన్సిలర్ మేకల దాసు ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్, సైడ్ డ్రైన్‌లను ప్రారంభించారు. 90లక్షల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సైడ్ డ్రైవ్‌లు, సిసి రోడ్ల పనులు చేస్తున్నమని, ఎటువంటి అవసరం ఉన్న ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, కౌన్సిలర్ వంగతిరుపతి, జోగుల మల్లయ్య, మిర్యాల రాజేశ్వర్ రావు, మల్లేష్, కుదారి శ్రీనివాస్, రఫీక్ ఖాన్, నర్సింగ్, కాటం రాజు, కందుల ప్రశాంత్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన మున్సిపల్ కమిషనర్



బెల్లంపల్లి, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపిక అయిన బెల్లంపల్లి పట్టణ విద్యార్థులను బుధవారం రోజున స్థానిక ఎ.ఎం.సి గ్రౌండ్స్ వద్ద బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అభినందించి సత్కరించారు. ఇటీవల మంచిర్యాలలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) క్రికెట్ పోటీలలో అండర్ 14 విభాగంలో ఎ.కుందన్ (సెయింట్ ఆంథోని స్కూల్), ఆర్.అభినవ్ (శ్రీ ఉషోదయ స్కూల్), ఆర్.రిత్విక్(శ్రీచైతన్య స్కూల్), టి.పవన్ సుత(సెయింట్ ఆంథోని స్కూల్), అండర్17 విభాగంలో సాత్విక (ఎస్ఆర్ గాయత్రి కాలేజి) ప్రతిభ కనబరిచి నిర్మల్‌లో జరుగబోయే జోనల్ పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ జట్టు కోచ్ ఎం.ఎ విజయ్, సీనియర్ క్రీడాకారులు సిహెచ్.వేణు, ఆర్.శ్రీనివాస్, ఆర్.తిరుపతి, ఎం.ఉమా మహేష్, టి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం మండల హిందూ వాహిన నూతన కమిటీ ఎన్నిక



జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండల హిందూ వాహిని నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని శ్రీపట్టాభి సీతారామస్వామి దేవాలయంలో జరిగిన మండల హిందూ వాహిని సమావేశంలో కార్యకర్తల అభిప్రాయం మేరకు మంచిర్యాల జిల్లా విభాగ్ ప్రముఖ్ ఆదర్శ్ భారతీయన్ జిల్లా సంయోజక్ గణేష్ ల ఆధ్వరనయంలో మండల హిందూ వాహిని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మంచిర్యాల జిల్లా హిందూ వాహిని సహ్ సంయోజక్‌గా దండవేణి శ్రీధర్ జన్నారం మండల సంయోజక్‌గా కాల్వ సాయి మండల సహ్ సంయోజక్‌గా కడ అనిల్ మండల సంపర్క్‌గా కోన అనిల్ మండల యువ ముంజంపల్లి సాయి మహజళా సురక్ష సమన్ కందుల రమేష్ సమాచార సేకరణ వెల్గమ్ శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్నారం మండలంలోన హజందూ వాహిని కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తామని హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతామని హిందువుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి

నస్పూర్, ప్రభాతవార్త

జిల్లాలో ఈ నెల 9వ తేదీ నుంచి నిర్వహించనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించనున్న సదరం శిబిరం పాల్గొనుటకు మీ-సేవా కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకొని సకాలంలో హాజరు కావాలని, సదరం సర్టిఫికెట్ కాలపరిమితి పూర్తి అయిన వారు పునరుద్ధరణ కొరకు, నూతన ధృవపత్రం పొందుటకు హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 9న మూగ చెవుడు(50), 13న శారీరక వికలాంగులు-ఆర్థో(50), 19న కంటి చూపు (30), 26న మానసిక వికలాంగులు(50) సకాంలో సదరం శిబిరానికి హాజరు కావాలని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యునిగా రేణికుంట్ల ప్రవీణ్ బాధ్యతల స్వీకరణ



బెల్లంపల్లి, ప్రభాతవార్త

తెంగాణా రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యునిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఆర్థిక వైద్యశాఖల మంత్రి టి.హరీష్ రావు సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసిఆర్ తనకు ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యుని బాధ్యతను నెరవేర్చి దళిత గిరిజనులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు జగదీశ్వర్ రెడ్డి సత్యవతి రాథోడ్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోరుకంటి చందర్, గువ్వల బాలరాజు, నోముల భగవత్, గాదరి కిషోర్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు రావుల శ్రీధర్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఆరోగ్యం ఉల్లాసం



జన్నారం, ప్రభాతవార్త

క్రీడలతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారని జన్నారం మండల పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు భూమేష్ అన్నారు. బుధవారం రోజు గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిఇన కార్యక్రమంలో పంచాయతీలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో క్రీడాకారుల సౌకర్యార్థం క్రీడలకు సంబంధించిన క్రీడా సామాగ్రిని క్రీడాకారులకు అందించారు. ఈ సందర్భంగా క్రికెట్ వాలీబాల్ డంబుల్స్ రింగ్స్ స్కిప్పింగ్ తదితర సామాగ్రిని వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో క్రీడాకారులు అన్ని రకాలుగా అభివృద్ధిలోకి రావాలనే ముఖ్య ఉద్దేశంతో గ్రామలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయా ప్రాంగణాలలో క్రీడాకారుల సౌకర్యార్థం క్రీడా సామాగ్రిని సైతం అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాహుల్ వార్డు సభ్యులు గంగన్న యాదవ్, అనిల్, కోఆప్షన్ సభ్యులు రావుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించిన సర్పంచ్

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో జర్పంచ్ జాడి గంగాధర్ గ్రామంలోని పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలను వేయించారు. బుధవారం రోజున మండంలోని తిమ్మాపూర్ గ్రామంలో సర్పంచ్ జాడి గంగాధర్ పశు వైద్య సిబ్బందితో గ్రామంలోని పశువులకు గాలికుంటూ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యగా టీకాలను వేయించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ గ్రామంలోని పశువులు ఆరోగ్యంగా ఉంటే మనం కూడా ఆరోగ్యంగా ఉంటామని అందుచేత వాటికి ఎటువంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా పశువైద్యుల చేత ఈ టీకాలు వేయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పశువైద్య ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యను వ్యాపారం చేసినోళ్లకే మంత్రి పదవులు

**- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్**

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 4 ప్రభాతవార్త :
విద్యను వ్యాపారం చేసినోళ్లకే మంత్రి పదవులు అని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. కేయూ నిర్వహించిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఇంటర్వ్యూ మార్కుల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి సబితకు మంత్రి మల్లారెడ్డికి పీహెచ్‌డీ విలువలు తెలియదని, వర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవినీతి, అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేవారు. వర్సిటీలో అక్రమాలుజరిగితే ఉన్నత విద్య మండలి చైర్మన్ లింబాద్రి ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఆయన తక్షణమే విద్యాశాఖ మంత్రిని మంత్రివర్గంనుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మూడు లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో వర్సిటీలకు ఎంత బడ్జెట్ కేటాయించారో వాటి వివరాలను బయటపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు రాజకీయ నాయకులు కాకూడదనే కుట్రతోనే కేసీఆర్ వర్సిటీలపై పోలీసు నిర్బంధం కొనసాగిస్తున్నార న్నారు. సీఎం హోదాలో కేసీఆర్ ఎన్నడూ వర్సిటీలను సందర్శించలేదని విమర్శించారు. వర్సిటీ తరగతి గదుల్లో ప్రయోగ శాలల్లో ఉండాల్సిన పీహెచ్‌డీ విద్యార్థులు రోడ్లపై ధర్నాలు చేస్తున్నారని అన్నారు. పిరికి పందల్లా ప్రగతి భవన్‌లో కూర్చొని పాలన కొనసాగిస్తూ పోలీసుల రక్షణ లేకుండా కేసీఆర్ కేటీఆర్



ఇంట్లోనుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో కేయూ జాక్ చైర్మన్ తిరుపతియాదవ్, జాక్‌నాయకులు గుగులోతు రాజు, మాచర్ల రాంబాబు, ఆరెగంటి నాగరాజు, మట్టెడ కుమార్, ఎండి.పాషా, నిమ్మల రాజేష్, మంద నరేష్, కేతపాక ప్రసాద్, జగదీశ్వర్, ప్రశాంత్, విజయ్, జగన్, సురేష్ పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రింట్ మీడియా జర్నలిస్టులు అస్తిత్వాన్ని కాపాడుకోవాలి

**ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆవిర్భావం**

హన్మకొండ,ప్రభాతవార్త
ప్రింట్ మీడియా జర్నలిస్టులు ఐక్యంగా ఉండి అస్తిత్వాన్ని కాపాడుకోవాలని సీనియర్ జర్నలిస్టులు సంఘాల నాయకులు అన్నారు. బుధవారం హన్మకొండలో గల వేద బాంక్వెట్ హాల్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లాలోని వివిధ జర్నలిస్టు సంఘాలు,వివిధ పత్రికల్లోని నాయకులు,పాత్రికేయులు హాజరై మీడియా రంగ ంలో వస్తున్న నూతన పోకడలు ముఖ్యంగా ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు తమ హక్కులు సాధించుకోవడం ఐక్యతను చాటుకోవడం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా ప్రసంగించారు.తెలంగాణ ప్రింట్ మీడియా జర్నలిస్టులు అసోసియేషన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్లు కంకణాల సంతోష్,కట్కూరి రవికుమార్,ఉటుకూరి సాయిరాం,బొమ్మగాని ఆదర్శ్,అల్వాల సదాశివుడు,సీనియర్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ మీడియా రంగంలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు ఉనికి కష్టతరంగా మారు తుందని ఇలాంటి తరుణంలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు ఐక్యంగా అస్తిత్వాన్ని కాపాడు కునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏర్పాటైన నూతన ప్రింట్ మీడియా అసోసియేషన్ ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న ఏ రాష్ట్ర



యూనియన్‌కి ఇతరజర్నలిస్టు సంఘాలకు వ్యతిరేకం కాదని అదే విధంగా అనుబంధ సంఘం కూడా కాదని అడహాక్ కమిటీ ప్రతినిధులు స్పష్టం చేశారు.సమావేశానికి పెద్ద సంఖ్యలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు హాజర య్యారు.నూతనంగా ఆవిర్భవించిన అసోసియేషన్‌కు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు పలువురు సీనియర్ జర్నలిస్టులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు

**6న రూ.900కోట్లతో మంత్రి కేటీఆర్‌చే ప్రారంభం**

హన్మకొండ,ప్రభాతవార్త
6వ తారీఖున రూ.900కోట్లతో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అభివృద్ధి పనులు,శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు ఉన్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు.బుధవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగాచీఫ్ విప్ మాట్లాడుతూ ఈ నెల ఉదయం 6గంటలకు మంత్రి కేటీఆర్ రానున్నట్లు తెలిపారు.కుడా గ్రౌండ్స్‌లో కార్యకర్తలతో బహిరంగ సభ సుమారు 900 కోట్ల పనుల ప్రారంభం,మరికొన్ని శంకుస్థాపనలు ఉంటాయన్నారు.టెంపుల్ టూరిజంగా నగరం రూపొందనుందన్నారు.ఆర్టీసీ మాడల్ బస్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. బిజెపి చిల్లర రాజకీయం చేస్తుందని విమర్శించారు. ప్రజలని కించపరిచే విధంగా మాట్లాడు తున్నారని మండిపడ్డారు.మేము గాంధీని పూజిస్తుంటే.. బిజెపి వాళ్లుగాడ్సేను పూజిస్తున్నారని విమర్శించారు.మాకు బిజెపితో పని లేదని ఎన్డీయేలో చేరాల్సిన అవసరం మాకు లేదని స్పష్టం చేశారు.మోడీకి తెలంగాణ ప్రజలపై ప్రేమ ఉంటే విభజన హామీలు ఎందుకు నెరవేర్చలేరని ప్రశ్నించారు.రాబోయే ఎన్నికల్లో బిజెపికి



డిపాజిట్లు కూడా దక్కవన్నారు.ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా ఒడిపోతారనితన అబిప్రాయాన్ని వెలిబుచ్చారు.అనంతరం బస్వరాజు సారయ్య మాట్లాడారు.కేటీఆర్‌పై మోడీ వ్యాఖ్యలు సరైంది కాదన్నారు.దేశ ప్రజలంతా రాష్ట్రం వైపు చూస్తున్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ డిపాజిట్లు గల్లంతు అవుతాయని అన్నారు.

# ఆర్ట్స్ కళాశాల ముందు యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల వంట వార్పు



ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 4 ప్రభాతవార్త :
కేయూ యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల అందరిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ గత 20రోజులనుంచి వివిధ రూపాలలో నిరసనలు తెలియచేస్తూ ప్రభుత్వానికి విన్నవించే ప్రయత్నం చేస్తున్నారు. ఐతే గత ఆరు రోజుల నుంచి నిరవధిక సమ్మెచేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం అధ్యాపకులు అందరూ టెంట్ ఆవరణలో వంట వారువ చేసి రోడ్డుమీదనే బైఠాయించి భోజనాలు చేస్తూ నిరసన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కేయూ సీటీఏ జాక్ కోచైర్మన్ డాక్టర్ మాదాసి కనకయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆరూరి సూర్యం, డా.ఎ.శ్రీలత, డా.టి.శ్రీలక్ష్మీ, డా.బి.రమాదేవి, డా.కె.భాగ్యలక్ష్మీ, డా.డి. భిక్షపతి, డా.ఎల్.సూర్యనారాయణ, డా.ఎ.సాంబశివరావు, డా.చంద్రశేఖర్, డా.వెంకటేశ్వర్లు, పుల్లరమేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి భవనం ముందు ధర్నా

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 4 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి భవనం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నానుద్దేశించి తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ వర్కింగ్ చైర్మన్ డా.ఎం.రామేశ్వర్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ నాయకులు డా.జి.వెంకటేశ్వర్లు, డాక్టర్ జరుపుల చందులాల్, డా.వి.వెంకటేష్, డా.హరీష్, సుదర్శన్, ఆర్‌డి.ప్రసాద్,డా.సోమేశ్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సంగీత్ కుమార్, మంజుల, డా.కల్పన, గాదె కిషన్, డా.వీణ, వాణిశ్రీ, డా.సతీష కుమార్, శశిధర్, రేఖశ్రీ, డాక్టర్ ఉష తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం**

హన్మకొండ,ప్రభాతవార్త
హన్మకొండ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ఖ హాజరై మాట్లాడారు.ఈ నెల 6న కుడా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రతి డివిజన్ నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. 50వేల మందితో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర పురపాలక,ఐటీ శాఖ మంత్రి



కేటీఆర్ రానున్న నేపథ్యంలో సుమారు రూ.900 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ కుస్థాపన చేయనున్నారని అన్నారు. రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న,కుడాచైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్,మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్‌గౌడ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు వివిధ విభాగాలకు ,చెందిన ముఖ్యులు హాజరయ్యారు.

## అపోలో క్లినిక్స్ కొత్త కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం,ఎమ్మెల్యే చల్లా



హన్మకొండ,ప్రభాతవార్త
ప్రఖ్యాత అపోలో హాస్పిటల్స్ లిమిటెడ్ గ్రూప్‌లో భాగమైన అపోలో క్లినిక్స్ సరికొత్త బ్రాంచ్‌ని బుధవారం హన్మకొండ బాలసముద్రంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్,పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,అపోలో నేషనల్ హెడ్ తరుణ గులాటిలు మల్టీ స్పెషాలిటీ క్లినిక్‌ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అపోలో నేషనల్ హెడ్ తరుణ గులాటి మాట్లాడుతూ మెడికేర్‌లో భారతదేశం యొక్క అత్యంత విశ్వసనీయ పేర్లలో అపోలో ఒకటని ఈ క్లినిక్ సదుపాయం అద్భుతమైన నిపుణులు,అత్యాధునిక పరికరాలు మౌలిక సదుపాయలు,ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణతో ఒకే కేంద్రం లోని అన్ని సేవలను అందిస్తుం దని సమర్థవంతమైన స్క్రీనింగ్ ఖచ్చితమైన రోగనిర్ధారణ సమర్థవంతమైన చికిత్స,ఫాస్ట్ ట్రాక్ సొల్యూషన్స్ మొత్తం కుటుంబా నికి అపోలో క్లినిక్‌లు అందరికీ 360 డిగ్రీల సంరక్షణను అందజేస్తామని హామీ ఇస్తున్నాం అన్నారు. బాలస ముద్రంలో మేము అపోలో షుగర్,క్లినిక్‌లను డెంటల్ క్లినిక్‌ని మల్టీస్పెషాలిటీ ఓపిడి కలిగి ఉన్నామని తెలుపుతు సంతోషిస్తున్నామన్నారు.

# ఖజానా కార్యాలయానికి కష్టకాలం

## -శిధిలావస్థలో భవనం -ఇబ్బంది పడుతున్న సిబ్బంది

**నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

ఆరు మండలాలకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేట్ పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించే ఖజానా కార్యాలయానికి కష్టకాలం వచ్చింది. ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇరుకు గదుల్లో సిబ్బంది ఎన్నో ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. పట్టణంలో ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న తహసిల్ధార్ కార్యాలయానికి ఆనుకొని ఉన్న మూడు చిన్న గదుల్లో సిబ్బంది కష్టంగా విధులు నిర్వహిస్తున్నారు. 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ కార్యాలయం శిధిలావస్థకు చేరుకొంది. వచ్చిపోయే వర్షాలకు గదులన్నీ కురుస్తుండడం, స్లాబ్ పై పెచ్చులు ఊడిపోతున్నాయి. దీంతో ఈ భవనం ఎప్పుడు కూలిపోతుందనే భయంతో సిబ్బంది కాలం ఏళ్లదీస్తున్నారు. అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగ వేతన బిల్లులు ప్రైవేట్ కాంట్రాక్టర్ల పనులకు సంబంధించిన బిల్లులు గ్రామపంచాయతీలలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు రావాలంటే ఈ కార్యాలయ సిబ్బంది ప్రధాన పాత్ర పోషిస్తారు. ఇందుకోసం ఈ కార్యాలయానికి నిత్యం పదుల సంఖ్యలో అవసరమైన వ్యక్తులు వచ్చిపోతునే ఉంటారు. ఈ పనులను నిర్వహించడం కోసం కార్యాలయంలో ఏటివో, ఎస్‌టివో ఐదుగురు సీనియర్ అసిస్టెంట్‌లు ఒక జూనియర్ అసిస్టెంట్ తో పాటు మరికొంతమంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తుంటారు. వీరందరికీ సరిపడా గదులు లేకపోవడంతో ఒకే గదిలో అందరు విధులు నిర్వర్తించడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఫైల్స్ భద్రపరచానికి చోటు లేకుండా ఉంది. నిత్యం లక్షల రూపాయల ఆర్థిక లావాదేవీలను నిర్వహించే ఈ కార్యాలయానికి పెద్ద భవనం కావాలని పలుమార్లు స్థానిక ఎమ్మెల్యేకు వినతిపత్రం సైతం ఇచ్చినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ఇటీవల పట్టణానికి వచ్చిన మంత్రి హరీష్ రావుకు సైతం ఎస్టీవో



కార్యాలయానికి నూతన భవనం మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. కాగా స్థానిక ఎమ్మెల్యే పట్టణంలో పలు రకాల భవనాలు నిర్మించడానికి రూపాయలు కోట్ల నిధులు మంజూరు చేయించారు. కానీ ఇలాంటి ఆర్థిక వనరులను పెంచే కార్యాలయాలకు కొత్త భవనాలను నిర్మించేందుకు నిధులు కేటాయించకపోవడం శోచనీయమని పలువురు అంటున్నారు. అటు తాసీల్ధార్ కార్యాలయం, ఇటు ఖజానా కార్యాలయం రెండు శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు కుప్పకూలిపోతాయనే ఆందోళనతో సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికైనా ఖజానా కార్యాలయానికి నూతన భవన నిర్మించేందుకు నిధులు మంజూరు చేయావలసిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.




## ఇతర పార్టీల నుంచి భారీగా బిఆర్ఎస్‌లో చేరిక

**నెక్కొండ, అక్టోబర్ 4, ప్రభాతవార్త**



ఇప్పటివరకు కాంగ్రెస్ మరియు ఇతర పార్టీల్లో కొనసాగిన అప్పల్‌రావుపేట గ్రామ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన 20 కుటుంబాలు బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమ క్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. గద్దల పెద్ద ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, మారబోయిన లక్ష్మీనారాయణ, భిక్షపతి, మారబోయిన ఎల్లయ్య, దుర్గయ్య, రాజు, చెలకలపల్లి రఘు, దొంతరబోయిన సుధాకర్, లచ్చ మ్మ, బద్రమ్మ, అభిలాష్, పాపయ్య, చంద్రయ్య, చిన్న ఎల్లయ్య, గద్దల భిక్షపతి వీరిని పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యాసం బాలకృష్ణ, గుద్దేటి దామోదర్, బోల్ల భూపాల్, చిలకపల్లి యాకయ్య, కొయ్యడి శ్రీనివాస్, తెప్పని సాంబయ్య, కన్నెబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారుడి ఇంటి నిర్మాణ భూమి పూజ

**నల్లబెల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకం కింద ఎంపికైన నల్లబెల్లి గ్రామపంచాయతీకి చెందినటువంటి పరికి శాంత ప్రబాకర్ నూతన ఇంటి నిర్మాణం కోసం భూమి పూజకు హాజరైనటువంటి నల్లబెల్లి ఎంపీటీసీ జన్ను జయరపు బిఆర్ఎస్ నాయకుడు గ్రామ పార్టీ అధ్యక్షుడు కృతం శ్రీనివాస్, మీడియా ఇంచార్జ్ గుమ్మడి వెణు, ఉప సర్పంచ్ లత నాగేశ్వర రావు, 1వ వార్డు సభ్యులు పిరికి నవీన్, పార్టీ నాయకులు ఈదునూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని పట్ల నిర్లక్ష్యం వ్యవహరించిన వార్డెన్ మరియు హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

**నల్లబెల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

విద్యార్థిని పట్ల నిర్లక్ష్యం వ్యవహరించిన వార్డెన్ మరియు హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారికి ఏబిఎస్ఎఫ్, పిడిఎస్‌యూ సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బోట్ల నరేష్ మాట్లాడుతూ బుధవారం నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లి గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న 7వ తరగతి చదువుతున్న భూక్యా నిహారిక అనే విద్యార్థిని తోటి విద్యార్థులు వేధింపులకు గురి చేస్తున్నారని వార్డెన్ మేడంకి చెప్పినప్పటికీ కూడా పటించుకోకపోవడం వలన విద్యార్థిని మనస్థాపానికి గురై బిల్డింగ్ పై నుండి దూకడం వలన విద్యార్థిని రెండు కాళ్లు మరియు వెన్నుపూస బోక్కకు బలమైన గాయం అవ్వడంతో చికిత్స పొందుతుంది. తోటి వ్యార్థులు వేధింపులు గురి చేస్తున్నారని చెప్పినప్పటికీ కూడా సంబంధిత వార్డెన్ మరియు హెచ్‌ఎం స్పందించకపోవడం వలన విద్యార్థిని బిల్డింగ్ పై నుండి దూకిందని విద్యార్థి చెప్పడం చాలా బాధాకరమన్నారు. విద్యార్థుల యొక్క యోగక్షేమాలు చూసుకోవాలసిన వార్డెన్ హెచ్‌ఎంలు సకాలంలో స్పందిస్తే విద్యార్థిని బిల్డింగ్ పై నుండి దూకేది కాదని అన్నారు. విద్యార్థి పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న వార్డెన్ మరియు హెచ్‌ఎంలను పై శాఖపరమైన చర్యలు తీసుకోని మూడుచెక్కల గిరిజన ఆశ్రమం పాఠశాలలో రెగ్యూలర్ వార్డెన్ నియమించి అందుబాటులో ఉండే విధంగా చూడగలరని అన్నారు.



## నర్సంపేట ఆర్టీసి డిపో అద్దె బస్సుల డ్రైవర్ల యూనియన్ కూతన కమిటీ ఎన్నిక



**నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

నర్సంపేట ఆర్టీసి డిపో అద్దె బస్సుల డ్రైవర్ల యూనియన్ కూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా వరికెల మురళీ, ఉపాధ్యక్షుడిగా కట్ల ప్రశాంత్, కార్యదర్శిగా గుర్రపు రమేష్, కోశాధికారిగా ఎరుకల రాజు, సహాయ కార్యదర్శిగా వెనుకతల ఇంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అద్దె బస్సులపై పనిచేస్తున్న కార్మికులను రెగ్యూలరైజ్ చేయాలని, ఆర్టీసీ కార్మికులకు అందుతున్న సౌకర్యాలు మాకు కూడా అందేలా చూడాలని డిమాండ్ చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 11వ వార్డు కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్ అన్నారు. నర్సంపేట పట్టణంలో డెంగ్యూ మరియు మలేరియా జ్వరాలు అధికంగా పెరగడంతో 11వ వార్డులో బుధవారం కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్ వార్డులో మున్సిపల్ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ మరియు దోమల మందు పిష్కార్ చేయించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్, సంగెపు శ్రీధర్, మరియు వార్డు సభ్యులు పాలొన్నారు. కౌన్సిలర్ 11వ వార్డు ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## నిమ్మ తోటపై గడ్డి మందు పిచికారి



**చెన్నారావుపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

ఓ ప్రబుద్ధుడు నిమ్మతోట పై గడ్డి మందు పిచికారి చేయగా తోట ధ్వంసం అయిన సంఘటన మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామంలో నెలకొంది. బాధితుడు నాంపల్లి శ్రీనివాస్ బుధవారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక గ్రామపంచాయతీ చెంతనే తన వ్యవసాయ భూమిలో నిమ్మ తోటను సాగు చేశారు అన్నారు. తోట ఏపుగా ఎదిగి పూత దశకు వచ్చిందన్నారు. నాలుగు రోజుల క్రితం తోట వద్దకు వచ్చి చూడగా చెట్లన్ని ఎండిపోయయాన్నారు. చెట్లపై గడ్డి మందు పిచికారి చేయడం మూలంగానే సుమారు 130 చెట్లు దెబ్బతిన్నాయన్నారు. దీంతో సుమారు 3 లక్షల నష్టం వాటిలిందన్నారు. ఇందుకు తన సోదరుడు కారణమన్నాడు. గతంలో సైతం తన పంటలను దెబ్బతీసి ఎన్నో విధాలుగా ఇబ్బంది పెట్టాడు అన్నారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## ఆర్థిక సహాయం అందచేత



**నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని మహేశ్వరం గ్రామంలో ఇటీవల పాముకాటుతో మృత్యువాత పడ్డ బండి మాసన కుటుంబానికి ఏఐసీసీ సభ్యులు నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మహేశ్వరం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 25 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి, సర్పంచ్ మాడుగుల కవిత నిరంజన్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్లపల్లి జ్యోతి దేవేందర్, సొసైటీ డైరెక్టర్ బైరి జనార్ధన్, మాజీ సర్పంచ్ మిడిమాలపు మధు, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, మిడిమలపు దామొదర్ రెడ్డి, రాయిడి కరుణాకర్ రెడ్డి, పోగుల శ్రీను, రాయిడి తిరుపతి రెడ్డి, వడల శ్రీనివాస్ రెడ్డి, వీరమల్ల సంజీవరెడ్డి, మోతే రాజు, వంకాయలపాటి బద్రి, బొమ్మిడి కర్ణాకర్ రెడ్డి, లోడెం పైడి, వీరమల్ల సంజీవరెడ్డి, బొంత కర్ణాకర్, పులుగుల రాజిరెడ్డి, వంకాయలపాటి సుధాకర్ రావు, సౌరపు స్వామి, లింగాల కుమారస్వామి, వీరమల్ల కృష్ణారెడ్డి, బైరి వీరారెడ్డి, బొంత కుమార్, బూరుగుల రామారావు, బండి సుధాకర్, ఇల్లందుల ప్రకాష్, ఎర్రబెల్లి వినోద్, బొమ్మగాని వెంకటయ్య, పీట్ల రాజు, పులుగుల మాధవరెడ్డి, ఎర్రబెల్లి కుమార్, నేతునూరు తరుణ్, బండి సారంగం, కోడం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులలో అధిక దిగుబడులు

**దుగ్గొండి, అక్టోబర్ 4, ప్రభాతవార్త**



రైతులు యాజమాన్య పద్ధతులలో వ్యవసాయం సాగుచేస్తే అధిక దిగుబడులు వస్తాయని హార్టికల్చర్ అధికారి జ్యోతి అన్నారు. మండలంలోని చాపలబండ, మందపల్లి, అడవి రంగాపురం గ్రామాలలో బుధవారం అరటి తోటలను అయిల్ ఫామ్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. ఉద్యనవన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. రైతులు ఉద్యనవన పంటలు సాగుచేయాలన్నారు. అనంతరం రైతులకు పంటలపై సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి జీవన కుమార్, రైతులు ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, గుడిపెల్లి మల్లారెడ్డి, అంబరగొండ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో బిజెపి బైక్ ర్యాలీ



**బిజెపితో తెలంగాణ రాష్ట్రం సుభిక్షం**

**బిజెపి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జవహర్ లాల్**

**వెంకటాపూర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని తాళ్లపాడు క్రాస్ నుండి లక్ష్మీదేవిపేట వరకు బిజెపి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జవహర్ లాల్ మాట్లాడుతూ దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి తోనే సాధ్యం అవుతుందని అన్నారు. పాలమూరు సభలో గిరిజన యూనివర్సిటీతో పాటు పసుపు బోర్డును ప్రకటించడం ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ ప్రజల కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు కోరారు. బైక్ ర్యాలీలో బిజెపి ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, రాష్ట్ర గిరిజన మోర్చ అధికార ప్రతినిధి తాటి కృష్ణ, తెలంగాణ పాలసీ అండ్ రీసెర్చ్ ఇంచార్జి భూక్య రాజు నాయక్, గుగులోతు స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, రాకేష్ రెడ్డి, ఇమ్మడి రాకేష్ యాదవ్, హరీష్, పైడాకుల మల్లేష్, గొల్లపల్లి రవి, పచ్చిమట్ల తిరుపతి, మేకల రమేష్, కాసర్ల సురేష్, బ్రహ్మాచారి, ప్రేమ్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శులు కాసర్ల సురేష్, సంతోష్, వీరేందర్, వైద్యుల తిరుపతి రెడ్డి, తక్కళ్లపల్లి సుమన్ రావు, కారుపోతుల దేవేందర్, ధరంసింగ్, బానోతు రకికుమార్, అజ్మీర రూప్ సింగ్, తంగెళ్ల పల్లి శ్రీధర్, కృపాన్వేష్, సోనాసింగ్, సందీప్, మర్రి సాంబయ్య, శ్రీకాంత్, తక్కళ్లపల్లి రాజు, దాసరి రాజు, బూత్ కమిటీ భూక్య రాజ్ కుమార్, గుడిమె రాజు, ఆకిటి ప్రకాష్, త్రీ కోవెల రేవంత్, గోగుల మొగిలి, పిల్లల మర్రి రాజ్ కుమార్, శ్యామల రాజేందర్ కుమార్, అజ్మీర గోపాల్, తక్కళ్లపల్లి రాజు, గండ్ర ప్రవీణ్ రావు, రవీందర్ కుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఐఆర్ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలి

**టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్**

**టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్**

**టీఎన్జీవోస్ ములుగు అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్**

**టీఎన్జీవోస్ ములుగు ప్రధాన కార్యదర్శి పోలు రాజు**





**ములుగు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**
ఉద్యోగులకు ఐఆర్ విషయంలో కేసిఆర్ ప్రభుత్వం పునరాలోచించాలని టీఎన్జీవో అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌లు, టీఎన్జీవో కేంద్ర సంఘం, ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావును కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పే రివిజన్ కమిటీని నియమించాలని సిఎం కేసిఆర్‌ను కోరగానే కమిటీ వేసి ఉత్వర్వులు జారీ చేసినందుకు ఉద్యోగుల పక్షాన వారు సిఎంకు కృతజ్ఞతలు తెలి పారు. అయితే 5 శాతం మధ్యంతర భృతి విషయంలో ప్రభుత్వం పనరాలోచించాలని వారు తెలిపారు. మూడు పెండింగ్ డీఏలు మంజూరు చేయాలని, ఈహెచ్ఎస్ అమలు చేయాలని కోరగా వెంటనే అమలు చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. గతంలో కమిటీ వేసి రెండు సంవత్సరాలు కాలయాపన చేసి ఐఆర్ ఇచ్చే వారని, తెలంగాణ ప్రభుత్వం కమిటీ వేసి ఐఆర్ ప్రకటించడం హర్షణీయమని అన్నారు. అయితే మధ్యంతర భృతి 5 శాతం ఇవ్వడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, పోలు రాజు లు మాట్లాడుతూ గతంలో రెండు పీఆర్సీలు ఇచ్చిన ఘనత సిఎం కేసిఆర్ దక్కిందని, ప్రస్తుత పీఆర్సీ కనీసం 18 శాతం అన్నా ఇవ్వాలని, అలాగే మంచి ఫిట్‌మెంట్ ప్రకటించాలని వారు కోరారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెండింగ్ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని, డీఏలు, ఈహెచ్ఎస్, సీపీఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలని వారు మంత్రి హరీష్ రావును కోరారు.

## దళిత బంధు, గృహలక్ష్మీ లిస్టును రద్దు చేయాలి

మాదిగ యువసేన జిల్లా ఇంచార్జీ కాడెపాక శ్యాం



**వెంకటాపూర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ గ్రామానికి మంజూరైన దళిత బంధు, గృహలక్ష్మీ పథకాల లబ్ధిదారుల ఎంపికలో పలు అక్రమాలు జరిగాయని, ఈ లిస్టును రద్దు చేయాలని గ్రామానికి చెందిన దళితులు బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా మాదిగ యువసేన జిల్లా ఇంచార్జీ కాడెపాక శ్యాం ఆధ్వర్యంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ లీడర్లు దళిత బంధులో అనర్హులను ఎంపిక చేశారని, దీనితో నిరుపేదలకు అన్యాయం జరిగిందని అన్నారు. దళిత బంధు, గృహలక్ష్మీ లిస్టులను రద్దు చేసి గ్రామ సభ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దుమ్మటి రమేష్ మాదిగ, గడ్డమీద అశోక్ మాదిగ, వేల్పుల అనిల్ మాదిగ, ఇనుముల శ్రీకాంత్ మాదిగ, కాడపాక రాజు మాదిగ, మాదిగ మహిళలు, ఇనుముల అరుణ మాదిగ, శిలపాక సారమ్మ, రాజక్క, రత్న ఐలమ్మ, రత్న సారయ్య, పాల్గొన్నారు.

## 5 శాతం ఐఆర్‌ను నిరసిస్తూ కలెక్టర్ ఎదుట నిరసన

**ములుగు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి 5 శాతం ప్రకటించడాన్ని నిరసిస్తూ ఈ నెల 5 న ములుగు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గండె జగన్నాథం, తంగళ్లపల్లి రాజయ్యలు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 5 శాతం ఐఆర్ ఇచ్చి ఉద్యోగులు, పెన్షనర్లను అవమానించారని వారు ఆవేదన చెందారు. గత పీఆర్సీలో 31 నెలలు నష్టపోయామని, ఇప్పటికీ 11 శాతం డీఏ ఇవ్వాల్సి ఉందని వారు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి పెన్సనర్లు ఉదయం 10.30 గంటలకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## అటవీశాఖ అధికారుల నుండి భూములను

కాపాడాలని తహసీల్దార్ కు వినతి పత్రం



**వెంకటాపూర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**
గత 70 ఏళ్ల నుండి తమ తాతలు తండ్రులు పోడు చేసిన భూములను అటవీశాఖ అధికారులు నర్సరీల కోసమని లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి బారి నుండి మా భూములను కాపాడాలని వెంకటాపూర్ గ్రామానికి చెందిన నాయకపోడులు ఎంపిటీసీ జంగిలి శ్రీలత రవి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటిల ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం సర్వే చేసి తమకు ఇచ్చిన స.నెం. 544, 545 లలో భూములను ప్రభుత్వం కొలతలు వేసి ఇచ్చారు. ఇటీవల అటవీశాఖ అధికారులు తమ భూములను ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. అలాగే గృహలక్ష్మీ పథకంలో అనర్హులకు మంజూరు చేశారని, తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## గ్రామ పంచాయతీ, మార్కెట్ సముదాయానికి రెవెన్యూ స్థలం కేటాయింపు



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఫారెస్టు ప్లాంటేషన్‌నందుగల ఐదెకరాల 7 కుంటల రెవెన్యూ స్థలాన్ని నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మరియు మోడ్రన్ ఇంటిగ్రేటెడ్ సముదాయానికి కటాయిస్తూ తహసీల్దార్ సంధ్యారాణి దఎంపిడిఓ కుమార్‌లు సంబంధిత పత్రాలను బుధవారం సర్పంచ్ ఈసం రాంమ్మూర్తికి అందజేశారు. గ్రామ పంచా యతీకి మరియు మార్కెట్ సముదాయానికి స్థలం కేటాయించినందుకు తహసీల్దార్ సంధ్యారాణి మరియు అధికారులకు ఈ సందర్భంగా సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ లు సర్వ వెంకయ్య, రవీంధర్, ఆర్ఐ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ములుగు వార్త

## అడవిరంగాపూర్ పంచాయతీకి స్పోర్ట్స్ కిట్



**వెంకటాపూర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**
మండలంలోని అడవిరంగాపూర్ గ్రామపంచాయతీకి మూడు కేసిఆర్ కిట్‌లు మంజూరు చేయగా ఎంపీడీఓ శ్రీనివాస్ చేతుల మీదుగా సర్పంచ్ మేకల మహేందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని యువత కోసం మూడు తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయగా, బుధవారం కేసిఆర్ క్రీడా కిట్లు ఇవ్వడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాస్, ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధుడైన నాయకుడిని ఎన్నుకోవాలి

బదావత్ రాజేందర్ నాయక్



**ములుగు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**
ములుగు నియోజకవర్గంలో సమర్ధుడైన నాయకుడిని ఎన్నుకోవాలని సామాజిక లంబాడ న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షుడు కోరె రవి యాదవ్ అన్నారు. సామాజిక లంబాడా న్యాయ వేదిక యూత్ సమావేశానికి బదావత్ రాజేందర్ నాయక్ అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షులు కోరె రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లా లోని ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి న్యాయం చేసే నాయకులను ఎన్నుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

## పేదింటి బిడ్డలను ఆదుకునేందుకు కేసిఆర్ పథకాలు

**జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్**

**ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్**



**వెంకటాపూర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**
నిరుపేదలను ఆదుకునేందుకే ముఖ్యమంత్రి కేసిఆర్ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్‌ర, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం సమావేశపు హాలులో 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు, 29 గ్రామ పంచాయతీలకు స్పోర్ట్స్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను ఆదుకునేందుకే ప్రభుత్వం కృషి చేస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు ప్రవేశపెడుతున్న పథకాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతునాన్నయని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సిఎం కేసిఆర్ లక్ష్యమని, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకంలో మేనమామగా సిఎం ఆడబిడ్డల పెండ్లి భారాన్ని తగ్గించేందుకు రూ. 1 లక్ష 16 వేల లు అందిస్తున్నారని తెలిపారు. డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్, తహసీల్దార్ ఖాజా మోహినుద్దీన్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, మండల్ కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, వెంకటాపూర్ ఎంపీటీసీలు అనిత వీరమల్లు గౌడ్, జంగిలి రజిత, బూర్గుపేట ఎంపీటీసీ కందారపు మధూకర్, బిఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు పుత్లిబాయి, నర్సాపూర్ వార్డు సభ్యులు రాజేందర్, రఘు, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

# ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

### మంత్రి దయాకర్ రావు
### రూ.354 కోట్లతో బతుకమ్మ చీరలు

*తొర్రూరు/ తొర్రూరు రూరల్,అక్టోబర్ 04,ప్రభాతవార్త*



ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని,ఈ పండుగకు కానుకగా సీఎం కేసీఆర్ చీరలు అందిస్తున్నారని రాష్ట్ర పంచాయ తీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎల్ వై ఆర్ గార్డెన్‌లో మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీని అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి మంత్రి దయాకర్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బతుకమ్మ చీరల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.354 కోట్ల నిధులను విడుదల చేసిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రాష్ట్రంలోని నిరుపేద ఆడబిడ్డలకు చీరలను పంపిణీ చేస్తున్నదని తెలిపారు.18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకి చీరలను పంపిణీ చేస్తుండగా,రాష్ట్రంలో సగటున ప్రతి సంవత్సరం కోటి మందికిపైగా ఆడబిడ్డలకు లబ్ధి చేకూరుతున్నదన్నారు. జరీతో పాటు వివిధ రంగుల కాంబినేషన్‌తో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను తయారు చేయించిదని,విశ్వవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రతీకగా నిలిచాయన్నారు.మహిళలు ఎంతో ఉత్సా హంగా జరుపుకునే ఈ పండుగకు ఆడ బిడ్డలం దరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ 2017 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు.చీర విలువ చూడ కుండా ఇచ్చిన కానుకను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో నర్సింగరావు, మున్సి పల్ చైర్మన్ మంగళ పల్లి రామ చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్ సరస్వతి,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్ రావు,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు,కౌన్సిలర్లు తూర్పాటి సంగీత,పేర్ల యమునా,ధరావత్ సునీత, దొంగరి రేవతి,చకిలేల అలివేలు,కర్నే నాగజ్యోతి ,బిజ్జాల మాధవి,గుగులోత్ శంకర్, కోఆప్షన్ సభ్యులు జలకం శ్రీనివాస్,జలీల్,కుర్ర కవిత, నాయకులు దొంగరి శంకర్,కుర్ర శ్రీనివాస్, జై సింగ్ నాయక్,బిజ్జాల అనిల్,కర్నే నాగరాజు, తూర్పాటి రవి,పేర్ల జంపన్న, మనిరాజ్, ముద్దసాని సురేష్, పాల్గొన్నారు.

# ఇంటింటికి బిజెపి సంక్షేమ పథకాలు

### కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు
### నిధులు కేంద్ర ప్రభుత్వానివి ప్రచారం రాష్ట్ర ప్రభుత్వానివి
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

*వరంగల్ అక్టోబర్ 04 ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. బుధవారం వరంగల్ తూర్పు 41వ డివిజన్ అధ్యక్షులు పొడిశెట్టి శ్రీనివాస్ ఆద్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంకు ముఖ్య అతిదిగా కుసుమ సతీష్ బాబు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ అభివృద్ధికోసం విడుదల చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు రైతులకు నిరుధ్యోగులకు చేయూతను ఇచ్చే కేంద్ర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం కావాలనే మరుగున పడేస్తుందని అన్నారు. వైద్య సేవల కోసం ఆయుస్మాన్ బారత్, గృహ నిర్మానాల కోసం అటల్ బిహారీ ఆవాస్ యోజన, వ్యాపా రాల కోసం ముద్ర లోన్లు, అమృత్ స్మార్ట్ సిటీ లాంటి పథకాలు రాష్ట్రంలో అమలు కాకుండా బిఆర్ఎస్ అడ్డు కుంటుం దని అన్నారు. రాష్ట్ర ప్రజలు స్వతహాగా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పట్ల అవగాహన పెంచుకుని ఆన్‌లైన్‌లో అప్లై చేసుకుని లబ్ది పొందుతున్నారని తెలిపారు. పైగా తెలంగాణ ప్రభుత్వం కావాలనే కేంద్ర ప్రభుత్వంపై నిధులు ఇవ్వడం లేదని విష ప్రచారం చేస్తుందని ప్రజలు గమనిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునా రెడ్డి, ఐటి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్, వరంగల్ ధళిత మోర్చా ఉపాధ్యక్షులు పోలెపాక జనార్ధన్, భైరి నాగరాజు, మైధం వీరస్వామి, పెండ్యాల రమేశ్, మైదం సుధర్శన్, భైరి మురళీ కృష్ణ, జిల్లా డివిజన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పార్టీలో పలువురి చేరికలు

*కండువా కప్పి ఆహ్వానించిన సీతక్క*

**ములుగు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** వెంకటా పూర్ మండలం పాపయ్య పల్లె, నర్సింగా పూర్ గ్రామానకి చెందిన పలువురు బిఆర్ఎస్ నుండి కాంగ్రేస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ శ్రేణులు తెలిపాయి. పాపయ్య పల్లె గ్రామానికి చెందిన అజ్మీర సమ్మయ్య, అజ్మీర సుశీల, పోరిక నాగేందర్, పోరిక రాజేందర్, గుగులోతు శ్రీను, భూక్య కవిత, ధరంసోతు లక్ష్మీ, పోరిక రుక్కమ్మ, పోరిక లక్ష్మీ, పోరిక రాజమ్మ, బోడ స్వరూప, మాలోతు వాలు నాయక్, అజ్మీర విజేందర్‌లు, నర్సింగాపూర్ గ్రామానికి చెంది మత్స్య సొసైటీ చైర్మన్ సాద శంకర్, సాద సారయ్య, రత్నం సమ్మయ్య, రజనీ కాంత్, మారపెల్లి సమ్మయ్య, కొలుగురు కుమార్, రత్నం రత్నాకర్ తోటు సమారు 120 మంది చేరినట్లు తెలిపారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రేస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ఎండీ. చాంద్ పాషా, నాయకులు బండి శ్రీనివాస్, సుమన్ రెడ్డి, ఎంపీటీసీ లంబాడీ భాస్కర్, నాయకులు కట్టెకోళ్ల వెంకటేశ్, వక్కల నర్సయ్య, కొండ తిరుపతి, మైస ప్రభాకర్, బోడ రాములు, వసీం తదితరులు పాల్గొన్నారు.



## తండా బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*రాయపర్తి, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

నేడు మండలంలోని పలు తండాలలో నిర్వహించే తండా బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఎన్నికల ఇన్చార్జి గుడి గోపాలరావు అన్నారు.బుధవారం మండలంలోని జయరామ్ తండా(ఎస్) గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయ తీలలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన,ప్రారంభోత్సవాలను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతలు మీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ అధికార ప్రతినిధి సంతోష్ గౌడ్, మండల నాయకులు ఎలామంచి శ్రీనివాస్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన
# కాట్రపల్లి ఉప సర్పంచ్

### -పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి

*రాయపర్తి, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ఉప సర్పంచ్ కందుకూరి రేణుకయాకయ్య బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో కొత్తగా చేరిన వారికి సమూచిత స్థానం కల్పిస్తామని వారికి మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి యండి అన్వర్, రైతు కన్వీనర్ కత్తి యాకయ్య, ఎస్ఎంసి చైర్మన్ గుమ్మడిరాజు, సోషల్ మీడియా అధ్యక్షుడు చెనబోయిన యాకయ్య, మాజీ అధ్యక్షుడు కత్తి సోమన్న, గ్రామ ముఖ్య నాయకులు మండల ఎల్లయ్య, బోనగిరి సమ్మయ్య, కత్తి వెంకన్న, ముప్పిడి సంజీవ(పెద్ద), ముప్పిడి రమేష్, ముప్పిడి సంజీవ(చిన్న),ఎదురూరి సారయ్య, చెనబోయిన సురేష్ పాల్గొన్నారు.

## ముందస్తు అక్రమ అరెస్టులు
# అప్రజాస్వామిక చర్య

*గార్ల, అక్టోబర్4 ప్రభాతవార్త:*



కార్మికుల సమ్మెహక్కులను కాలరాస్తు అంగన్‌వాడీలను ముందస్తుగా పోలీస్‌లతో అరెస్ట్ చేయించడం ప్రభుత్వ అప్రజాస్వామిక చర్య అని సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా హైదరాబాద్‌లోని ఇంధిరాపార్కులో బుధవారం జరిగే దర్నాకు వెళ్తున్న అంగన్‌వాడిలను ముందుస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఆయన పోలీస్ అదుపులో ఉన్న అంగన్‌వాడిలను పరామర్శించి మాట్లాడుతు అంగన్‌వాడిల సమస్యలను పరిష్కారించాలని సమ్మెనోటీసు ఇచ్చి గత33రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడి సమస్యల పరిష్కారానికి ముందుకురావాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్‌నాయకులు బి,కృష్ణకుమారి, వి.సుజాత, జి.సరిత, రోజారాణి, కోటమ్మ, భారతి, రుక్కమ్మ, ఆయాలు, తదితరులు అరెస్టైన వారిలో ఉన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన ఉండాలి

*మంగపేట అక్టోబర్04, ప్రభాతవార్త*

ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరిలో అవగాహన ఉండాలని, అదే విధంగా నియంత్రణపై కూడా అవగాహన ఉండాలని మంగపే ఎస్ఐ రవికుమార్ అన్నారు. మంగపేట మండల కేంద్రంలో ఉన్న శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో బుధవారం ఈకార ్యక్రమాన్ని నిర్వహించారు. మంగపేట మండల కేంద్రంలో ప్రతీ నెల మొదటి బుధవారం సైబర్ జాగృతీ దివాస్ నిర్వహించడానికి తెలంగాణా రాష్ట్ర సైబర్ సెక్యురిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది దీనిలో బాగంగా దీనిలో బాగంగా మంగపేట ఎస్ఐ గోదారి రవికుమార్ హాజరై మాట్లాడారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్ళు అనిన మార్గాలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నారని, ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా తగిన మూల్యం చెల్లించు కోక తప్పదని దీనిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని ఆయన సూచించారు.

# నరేంద్రమోదీ రాష్ట్రానికి, కెసిఆర్ ఫామ్‌హౌజ్‌కు..

**దేశ ప్రధాని బ్యానర్లు చించివేయడం దేశ ద్రోహంతో సమానం**

**మంత్రి హరీష్‌రావు ఎంపి కొత్త ప్రభాకర్‌లపై కేసులు పెట్టాలి**

**కేంద్ర ప్రభుత్వం అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ అడ్డుకుంటుంది**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**



*వరంగల్ అక్టోబర్ 04 ప్రభాతవార్త:*

తెలంగాణ అభివృద్ధికి దేశ ప్రధాని రాష్ట్రానికి వస్తే మోహం చాటేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ఫామ్‌హౌజ్‌కి పోయి దాక్కోవడం సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. దేశ ప్రధాని వర్చువల్‌గా నిజామాబాద్‌లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తే బిఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యక్రమంలాగా మోడీ ఫోటోతో ఏర్పాటు చేసిన ఫ్లెక్షీలను చింపి వేసి మానిటర్‌లో వస్తున్న నరేంద్రమోదీ వర్చువల్ వీడియోను మంత్రి హరీష్‌రావు మానిటర్‌ను తన్ని అక్కడి నుండి తీసి వేయించడంపై బుధవారం వరంగల్ తూర్పులో బిజెపి పార్టీ నాయకులు మంత్రి హరీష్‌రావు ఎంపి కొత్త ప్రభాకర్‌ల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ సాక్ష్యాత్తు దేశ ప్రధాని ప్లెక్షీని చింపమన్న మంత్రి ఎంపిలపై రాష్ట్ర ప్రభుత్వం సిద్దిపేట సిపి తక్షణమే కేసులు నమోధు చేయాలని డిమాండ్ చేశారు. సభ్య సమాజం సిగ్గుపడేలా మంత్రి హరీష్‌రావు తన అనుచరులతో మంది మార్బలంతో నరేంద్రమోధీ ఫోటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్షీలను చింపి మానిటర్‌ను పగల గొట్టడం ఎంత వరకు సమంజసం అన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ సధకాల్లో నరేంద్ర మోధీ ఫోటోలు ఎందుకు పెట్టడం లేదో సమాదానం చెప్పి బిజెపిని ప్రోటోకాల్ విషయంలో ప్రశ్నించాలని అప్పటి వరకు మంత్రి హరీష్‌రావు ఎంపి కొత్త ప్రభాకర్‌లు దేశ ప్రజలకు బహిరంగ క్షమాపన చెప్పాలని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం అహంకారానికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. కచ్చితంగా పార్టీ పరంగా ఈ సంఘటనను పార్లమెంట్ ప్రీవిలేజ్ కమిటి దృష్టికి, నరేంద్ర మోధీ దృష్టికి తీసుకుపోయి రాజ్యంగ పరమైన చర్యలు తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునా రెడ్డి, ఐటి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్, వరంగల్ ధళిత మోర్చా ఉపాధ్యక్షులు పోలెపాక జనార్ధన్, భైరి నాగరాజు, మైధం వీరప్వామి, పెండ్యాల రమేశ్, మైదం సుధర్శన్, భైరి మురళీ కృష్ణ, జిల్లా డివిజన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్షాల చిల్లర రాజకీయాలు

**-రెండు మండలాలు మూడు వారదులు**

**-అభివృద్ధి చేసిన వారికి ఓట్లు అడిగే హక్కు**

**-ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే ఘాటు విమర్శలు**



*చెన్నారావుపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

అనతి కాలంలోనే కనివిని ఎరుగని రీతిలో నర్సంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని జగ్గు తండా ధర్మారావుపేట వాగు వద్ద రూ.7 కోట్లతో తిమ్మరాయుని పహాడ్ రంగాపురం వాగు వద్ద రూ.7 కోట్లు చెన్నారావుపేట గ్రామ సమీపంలో చెక్ డ్యాం వంతెన నిర్మాణానికి 18 కోట్ల 78 లక్షలు మంజూరు వాటి నిర్మాణాలకు బుధవారం శంకుస్థాపనలు చేశారు. ముందుగా ముద్దపురం బ్రిడ్జి వద్ద నుండి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి చెన్నారావుపేట తిమ్మరాయిని పహాడ్ పాపాయిపేట బోజరు జగ్గు తండా వరకు భారీగా ర్యాలీ కొనసాగించారు. అనంతరం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పాకాల మున్నేరు వట్టె వాగు పై వంతెనాలు లేక ఖానాపురం చెన్నారావుపేట మండలాల రైతులు ప్రజలు గీత కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. అంతేగాక మరికొంత మంది ప్రాణాలు సైతం కోల్పోయారన్నారు. గతంలో ఉన్నటువంటి నేతలు చేసింది ఏమీ లేదన్నారు. కనీసం వాగు వరకు రోడ్డు వేసిన పాపాన పోలేదన్నారు. ఈ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వంతెనల మంజూరుకు ఎంతో శ్రమించామన్నారు. రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించిన ఘనత తనది అన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధికి మరిన్ని నిధులు వస్తాయని ఇందుకు ప్రజలు తనకు మరోసారి అవకాశం కల్పించాలన్నారు.

**ప్రతిపక్షాల కుట్రలు తిప్పికొట్టాలి.....**

ప్రతిపక్ష పార్టీల కుట్రలు తిప్పి కొట్టే సమయం వచ్చిందన్నారు. గతంలో ఉన్నదూ లేని విధంగా చెన్నారావుపేట మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం జరుగుతున్నాయన్నారు. ఊరు వాడ అని తేడా లేకుండా సిసి బిటి రోడ్లు వేశామన్నారు. అంతేగాక రెండు పంటలకు సాగునీరు అందించామని దెబ్బతిన్న పంటలకు పరిహారం మంజూరు చేశామన్నారు. ఇలాంటి తరుణంలో కార్యకర్తలు ఐక్యంగా ఉండి రెట్టింపు ఉత్సాహంతో ఎన్నికలకు సిద్ధమై అధిక మెజార్టీకై పని చేయాలన్నారు. ఈ సమావేశంలో రెండు మండలాల జడ్పీటిసిలు పత్తి నాయక్, బత్తిని స్వప్న, మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, ఖానాపురం అధ్యక్షుడు వెంకట నరసయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ రఫీ, రైతు బంధు



మండల కన్వీనర్ బురి తిరుపతి, మాజీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, గ్రామాల సర్పంచులు కుండే మల్లయ్య, కొండవీటి పావని, పిండి విజయ, సొసైటీ చైర్మన్లు సత్యనారాయణ రెడ్డి, రవి, కంది కృష్ణ చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాన్ని పరామర్శ, ఆర్ధిక సాయం

*నడికూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండలం కేంద్రంలోని 1 వ వార్డు సభ్యురాలు తోర్నె లక్ష్మి కుమారుడు తోర్నె అనిల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తోటి వార్డు వార్డు సభ్యులు పరామర్శించి ఆర్ధిక సాయం చేశారు. పరామర్శించిన వారిలో ఉప సర్పంచ్ కిన్నెర మణి, వార్డు సభ్యులు తాళ్ల రవి, దుప్పటి మొగిలి, పిడుగు రమేష్, నాయకులు గొడిశాల రంజిత్‌కుమార్, మొర్రి సారయ్య, ఎలకంటి రాజు, తాళ్ళ వంశీ, సంగాల సుమన్, ఎండిగ రాజేశ్వర్‌రావు. కడ్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**స్నేహితుల ఆర్ధిక సాయం**

తోర్నె అనిల్ 2001 పదవ తరగతి మిత్రులు అనిల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యలను పరామర్శించి 25 వేల ఆర్ధిక సాయం అందించారు. ఆర్ధిన సాయం చేసిన వారిలో జి కుమార్, ఓ అనిల్, జి రాజకొమురు, ఎస్ సురేష్, ఎస్ సుమన్, టి మహేందర్, టి రవి, కె అంజయ్యు, కె రమేష్, ఈ కృష్ణకాంత్, ఏ మల్లయ్యు, డి విజేందర్, ఎం కుమార్, వి శ్రీను, బి మల్లేష్, బి రమేష్, జి రజేందర్, డి సుమన్, బి రవికుమార్, జే సతీష్, ఎండిగ వెంకటేష్ ఉన్నారు.






## సిపిఎస్ విదానం రద్దుచేసి 15శాతం ఐఆర్‌ను ప్రకటించాలి

**..టిఎన్‌జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్**

*వరంగల్ అక్టోబర్ 04 ప్రభాతవార్త:*



రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు 15శాతం ఐఆర్‌ను ప్రకటిస్తూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని వరంగల్ జిల్లా టిఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్ అన్నారు. బుధవారం టిఎన్‌జీవోస్ యూనియన్ ఆద్వర్యంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాద్యాయ పెన్షనర్లకు ఐదు శాతం మద్యంతర భృతి (ఇంటీరియల్ రిలీఫ్) ప్రకటించి జివో 133 విడుదల చేసిందని అన్నారు. ఐదు ఐఆర్ ప్రస్థుత ఉద్యోగులకు ఎలాంటి ఉపయోగం ఉందబోదని అర్ధిక స్థితి గతులు ప్రభుత్వం పరిగనలోకి తీసుకోవాలని అన్నారు. ప్రతి నెల మొదటి తేదికి జీతాలు వచ్చేల చూడాలని, హెచ్ఎస్‌పై ప్రకటన చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం కాలంగా పెండింగ్‌లో ఉన్న డిఎలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాద్యక్షులు రామానుజన్, జగదీశ్వర్, గద్దల రాజు, మురళీధర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి తోట చంద్ర రావు, దుర్గారావు, సిటీ అధ్యక్షులు కిరణ్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## పులిగిల్లలో బతుకమ్మ చీరల పంపిణీ

*నడికూడ,ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండగను పురస్కరించుకొని మహిళలకు అందిస్తున్న బతుకమ్మ చీరలు నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం సర్పంచ్ పాలకుర్తి సదానందం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోజ కిషోర్ రెడ్డి, గజ్జి రాధ కైలాసం, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరసింగం, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలు క్రమశిక్షణను పెంపొందిస్తాయి

**విధ్యార్ధులకు టీషర్ట్స్ అందించిన పోలీసులు**

*మంగపేట అక్టోబర్04, ప్రభాతవార్త*



మంగపేట మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న విధ్యార్ధులు మండల స్థాయిలో ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలో ఎంపికైన విధ్యార్ధులకు మంగపేట పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో టీషర్ట్స్ అందించారు. ఈసందర్భంగా ఎస్ఐ గోదరి రవికుమార్ మాట్లాడుతూ క్రీడలు శరీరక దృఢత్వం తోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, విధ్యార్ధి దశ నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఈదశలో క్రమశిక్షణ కలిగిఉండే విధ్యార్ధులు ఉన్నత శికరాలకు వెళ్ళుతారని ఎస్ఐ పేర్కొన్నారు. విధ్యార్ధులను అభినందించి వారికి టీషర్ట్స్ అందించారు.

జనగామ వార్త

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 4 ప్రభాతవార్త :*
డివిజన్‌కేంద్రంలోని రైతువేదికలో బుధవారం ఏర్పాటు చేసిన స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్, రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలాలకు చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ మంత్రిత్వ శాఖ ద్వారా మంజూరు చేసిన క్రీడా స్పోర్ట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. మండలాల వారిగా స్టేషన్‌ఘన్‌పూర్-23, చిల్పూర్ 24, జఫర్‌గడ్ 37, రఘునాథపల్లి 51, లింగాలఘనపురం 33 పంపిణీచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దేశంలో ఎక్కడాలేని విధంగా మనరాష్ట్రంలో ఇటీవల గ్రామీణ క్రీడలను



ప్రోత్సహించే విధంగా సీఎం కప్ పేరిట క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా కోటిమంది మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న 12,769జీపీలు అలాగే ఆవాసాలను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 17వేల గ్రామీణ క్రీడా ప్రాంగణములను నిర్మించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక స్టేడియం ఉండాలనే ఉద్దేశంతో ఇప్పటికే 50శాతం నియోజకవర్గాల్లో మినీస్టేడియంలు నిర్మాణం పూర్తి కావస్తున్నాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాపోటీలు నిర్వహించడం ద్వారా యువత పెడదారి పట్టకుండా చెడు వ్యసనాలకు బానిస కాకుండా ప్రతీరోజు కూడా క్రీడలు ప్రాక్టీస్ చేయడానికే యువత సమయం కేటాయించి సన్మార్గంలో పయనించడానికి దోహదపడుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే స్టేషన్‌ఘన్‌పూర్ మండలానికి చెందిన 55లక్షల 6వేల 380 కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఆర్డీవో వాసం రామ్మూర్తి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధికార ప్రతినిధి తాటికొండ సురేష్‌కుమార్, తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఎంపీటీసీ గన్ను నర్సింహులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌కు గురైన వ్యక్తికి న్యాయం చేయాలని సబ్‌స్టేషన్ ముందు ధర్నా

*రఘునాథపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త :*
మండలంలోని కంచనపల్లిలో మంగళవారం రాత్రి విద్యుత్‌షాక్‌కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాస్కుల కిరణ్‌కు న్యాయం చేయాలంటూ గ్రామస్తులు సబ్‌స్టేషన్ ముందు పెద్దఎత్తున ఆందోళన చేపట్టి ధర్నా చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే కిరణ్ విద్యుత్‌షాక్‌కు గురయ్యాడని ఆగ్రహిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సబ్‌స్టేషన్ ముందు బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో విషయం తెలుసుకున్న ఎస్‌ఐ రఘుపతి తన సిబ్బందితో సంఘటన స్థలం వద్దకు చేరుకుని ధర్నాను విరమించాలని చెప్పగా ప్రమాదానికి కారకులైన జూనియర్ లైన్‌మెన్ వీరస్వామి, లైన్‌మెన్ సామన్న గ్రామానికి రావాలని డిమాండ్‌చేశారు. విద్యుత్ సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రైవేటు వ్యక్తులతో విద్యుత్ మరమ్మతులు చేయించడం ద్వారా ప్రమాదాల రూపంలో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో గతంలో రఘునాథపల్లి(కంచపల్లిలో) లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన వేణుగోపాల్ గ్రామస్తులతో మాట్లాడి బాధితుడికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గవ్వని విజయ నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ కెమిడి రమ్య-రాజు, గ్రామస్తులు, ఈశ్వరయ్య, గుండె జోసఫ్, రాజేందర్, ప్యారపు రాములు, పృథ్వి, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రమోషన్లు ఇచ్చిన తరువాతే బదిలీలు చేపట్టాలి

*జఫర్‌గడ్, అక్టోబరు 4 ప్రభాతవార్త :*



ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇచ్చిన అనంతరమే ప్రభుత్వం బదిలీల ప్రక్రియను చేపట్టాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్, అధ్యాపక జ్వాల ఎడిటోరియల్ సభ్యురాలు గుంటి కళావతి డిమాండ్‌చేశారు. డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలు ఈనెలలో మహబూబ్‌నగర్‌జిల్లాలో జరుగనున్న నేపథ్యంలో డీటీఎఫ్ జనగామ జిల్లా బాధ్యులు మండలంలో పలు పాఠశాలలో పర్యటించారు. ఈసందర్భంగా ఉప్పుగల్ ఉన్నత పాఠశాలలో మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం కళావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉపాధ్యాయ విద్యా వ్యతిరేక విధానాల వలన ఇటు ఉపాధ్యాయులు, అటు విద్యార్థులు ఇక్కట్ల పలవుతున్నట్లు తెలిపారు. మల్టీజోన్ 2లో నిలిచిపోయిన ప్రమోషన్‌ల ప్రక్రియను తిరిగి ప్రారంభమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రమోషన్లు ఇచ్చిన తరువాతనే బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం అన్నివర్గాల ప్రజలు ఏవిధంగా కలిసికట్టుగా పోరాటాలు చేశారో అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులంతా కలిసి పోరాటాలు చేసినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఐఆర్ శాతం పెంచాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్‌జిల్లా ఉపాధ్యక్షులు షరీఫ్, జిల్లా కార్యదర్శి దూడయ్య, సురేష్, వేణుగోపాల్, వెంకటపతి పాల్గొన్నారు.

## వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన సీఐ నాగబాబు

*బచ్చన్నపేట, అక్టోబరు 4 ప్రభాతవార్త :*
ఈనెల 6నుంచి 8వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో నిర్వహించే ఫోటోగ్రఫీ ఎక్స్పో వాల్‌పోస్టర్లను బుధవారం మండలకేంద్రంలో నర్మెట సీఐ నాగబాబు స్థానిక ఎస్‌ఐ కంకల సతీష్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షులు సూత్రమే రమేష్, సెక్రటరీ నీల కుమారస్వామి, మచ్చ సతీష్‌కుమార్, సభ్యులు రాపల్లి శాంతయ్య, సదానందం, ప్రసాద్, సిద్దేశ్వర్, చందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు, నమోదు అవగాహనపై సైకిల్ ర్యాలీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఓటు హక్కు వినియోగం, ఓటు నమోదు కార్యక్రమం అవగాహనపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ ర్యాలీ బుధవారం సాయంత్రం జనగామ చౌరస్తాకు చేరుకుంది. హైదరాబాద్‌లో ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ జనగామ జిల్లాకు చేరుకోగా డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, అదనపు కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో మురళీకృష్ణ, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు ఈ సైకిల్ యాత్ర బృందానికి స్వాగతం పలికారు. అనంతరం సైకిల్ యాత్ర బృందం కలెక్టరేట్ వరకు ర్యాలీగా బయలుదేరి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరునమోదు కార్యక్రమం ఓటు హక్కు వినియోగంపై జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో మూడు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. స్వీఫ్ ఆక్టివిటీస్ ద్వారా జిల్లాలోని ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, బీఫార్మసీ తదితర విద్యాసంస్థలలో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించి యువతలో ఓటు నమోదు, ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించామని, 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకొనుటకు విద్యాసంస్థలలో ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేసి పకడ్బందీగా ఓటరు నమోదు కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## గడపగడపకు కాంగ్రెస్ గ్యారంటీలు

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 4 ప్రభాతవార్త :*
సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్‌ఫూర్ కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ



అధ్యక్షుడు నీల వెంకటేవ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు డివిజన్‌కేంద్రంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు అమలుకాని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడం ఖాయమన్నారు. కార్యకర్తలంతా కలిసి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, సింగపురం రాజు, పులిస్వామి, కాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొన్నారు.

## సోషల్‌మీడియాలో వస్తున్న భూసేకరణ వార్తకు భయాందోళన చెందవద్దు

*దేవరుప్పుల, అక్టోబరు 4 ప్రభాతవార్త :*



మండలంలో మంగళ వారం సోషల్ మీడియాలో జాతీయ రహదారి విస్తరణ జనగామ- తిరుమలగిరి జాతీయ రహదారి రెండోదశ విస్తరణకు ఎన్‌హెచ్ అధికారుల కసరత్తు.. భూసేకరణ ప్రక్రియను ప్రారంభించిన అధికారులు జాతీయ రహదారికి రెండువైపులా ఉన్న గృహస్తులకు నోటీసులు జారీచేశారు. రోడ్ సెంటర్ లైన్ నుంచి వందఫీట్ల వెడల్పుతో భూసేకరణ చేస్తున్నట్లు సమాచారం అనే వార్త సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతుండగా స్థానిక తహసీల్దార్ హుస్సేన్‌ను వివరణ కోరగా సింగరాజుపల్లి టోల్ ప్లాజా వద్దగల 106/4సర్వే నంబర్‌లో గల 151.763చ.మీ విస్తీర్ణము టోల్‌ప్లాజా వద్ద మాత్రమే అని భారీ వాహనాలకు ఇబ్బంది ఏర్పడుతున్న తరుణంలో జాతీయ రహదారి అధికారులు టోల్‌ప్లాజా ప్రాంగణంలో వెడల్పు జరుగుతుందని తెలిపారు. సోషల్‌మీడియాలో వస్తున్న వార్తను చూసి ప్రజలు ఆందోళన చెందవద్దని తెలిపారు.

## బాధిత కుటుంబానికి భవన నిర్మాణ కార్మికుల ఆర్థికసాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 4 ప్రభాతవార్త :*
డివిజన్‌కేంద్రానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు గాదె వెంకటయ్య ఇటీవల అనారోగ్య కారణాలో మృతిచెందాడు. ఈ మేరకు బుధవారం భవన నిర్మాణ కార్మికసంఘం ఆధ్వరయంలో 50కిలోల బియ్యం, రూ.4వేలు బాధిత కుటుంబానికి అందచేశారు. ఈసందర్భంగా భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు మాట్లాడుతూ పనిలో భాగంగా ప్రమాదవశాత్తు భవన నిర్మాణ కార్మికులు మృతిచెందితే ఆ కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అనంతరం భవన నిర్మాణ కార్మికులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నూతన బాధ్యతలు చేపట్టిన సీఐ సట్లరాజును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల అనిల్‌కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి చింత శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చింత వెంకటయ్య, ఉపాధ్యక్షుడు శాగ వీరయ్య, గ్రామ కోశాధికారి తాటికొండ వెంకటస్వామి, సింగపురం బాబు, తాటికొండ లింగయ్య, గాదె రాజు, చింత లింగయ్య, చింత మహేందర్, ఇరెల్లిసంపత్, తాటికొండ యాకయ్య పాల్గొన్నారు.



# అవినీతి నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా

**- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**

*లింగాలఘణపురం, అక్టోబరు 4 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పర్యటించి కార్యకర్తలతో ఆత్మీయ సమ్మెళన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కడియం మాట్లాడుతూ 30ఏళ్లుగా నేను రాజకీయాల్లో ఉంటూ ఉమ్మడి రాష్ట్రానికి తెలంగాణ రాష్ట్రంలో మంత్రిగా పనిచేశానని, ఎంపీగా, ఎమ్మెల్సీగా ప్రస్తుతం స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానన్నారు. మచ్చలేని నాయకుడినని, నన్ను నమ్మి ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, చిట్ల ఉపేందర్‌రెడ్డి, వర్క్స్ కమిటీ



చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, పీఏసీఎస్ చైర్మన్ మాజీ జడ్పీటీసీ గంగసాని రంజిత్‌రెడ్డి, సెవెల్లి సంపత్, వంగనాగరాజు, దూసరి గణపతి, కేమిడి యాదగిరి, వీరయ్య, గవ్వల మల్లేవం, ఎడ్లరాజు, యాదగిరిస్వామి, ఋషిగుంపల ఆంజనేయులు, శ్రీశైలం, పోకల శంకరయ్య, చౌదరపల్లి శేఖర్, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌భాస్కర్, ఉప్పల మధు, వివిధ గ్రామల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఝాన్సీరెడ్డి



*దేవరుప్పుల, అక్టోబరు 4 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ నూతన కార్యాలయాన్ని మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి ప్రతీ కార్యకరత కృషి చేయాలని, పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేయాలని ప్రతీ ఒక్కనాయకులు, కార్యకర్తలు వర్గ విబేధాలు లేకుండా ఒకేతాటిపై ఉండి పార్టీ గెలుపుకు కృషిచేసి జెండా ఎగురవేయాలని, తనపై టికెట్‌విషయం, పౌరసత్వంపై వస్తున్న ఆరోపణలను ఎవరు నమ్మవద్దని, తన భారత పౌరసత్వంపై అధిష్టానం, ఎన్నికల కమిషన్‌కు తెలియచేస్తానని మాట్లాడారు. పార్టీ టికెట్ కై అధిష్టానం ఆదేశాల మేరకు కట్టుబడి ఉంటానని తెలిపారు.

**-పార్టీలో పలువురి చేరిక..:**

మండలంలోని గొల్లపల్లి, లకావత్‌తండా, సీత్య, నల్లకుంట, ధరావత్ తండాల నుంచి ముఖ్యనాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఝాన్సీ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి, నల్ల శ్రీరాములు, సురేష్ బాబు, నర్సింహారెడ్డి, బోనగిరి యాకన్న, రమేష్, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

**-గడపగడప కార్యక్రమం విజయవంతం చేయాలి..:**

పాలకుర్తి నియోజకవర్గ గడ్డమీద కాంగ్రెస్‌జెండా ఎగురవేయడానికి ఈనెల 5వ తేదీనుంచి పాలకుర్తి నియోజకవర్గం ఝాన్సీ రెడ్డి దేవరుప్పుల మండలం రామరాజుపల్లి గ్రామంనుంచి గడపగడపకు కాంగ్రెస్ పల్లెపల్లెకు కార్యక్రమం చేపట్టనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు నియోజకవర్గ శాసనసభ్యురాలు సీతక్క పాల్గొననున్నారు. కార్యకర్తలు, నాయకులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.



# పెన్షనర్లను పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం

**-మాజీ ఎమ్మెల్యే కొమ్మూరిప్రతాప్‌రెడ్డి**

*జనగామ టౌన్, అక్టోబరు 4 ప్రభాతవార్త :*

ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్లను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అదిగో పీఆర్సీ, ఇదిగో ఐఆర్ అంటూ ఊరించి కొండను తవ్వి ఎలుకను తీసినట్లు ఐదుశాతం ఐఆర్ ప్రకటించి చేతులు దులుపుకుందీ బీఆర్ఎస్ సర్కార్ అని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గత జూలై 21న రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి హరీష్‌రావుకు పెన్షనర్ల సమస్యలు నివేదించి వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి



చేసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోగా, ఐదు శాతం ఐఆర్‌తో ఏకంగా జీవో విడుదల చేయడంతో యావత్ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు అగ్గిమీద గుగ్గిళమైనట్లు భగ్గుమన్నారు. అవసరమైతే ఆందోళనలకు సిద్ధమంటున్నారని, ఫ్రెండ్లీ ప్రభుత్వం ఎన్నికల కోడ్‌రాకుముందే సమస్యలు పరిష్కరిస్తూ ఉత్తర్వులివ్వాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ తరుపున హెచ్చరించారు. కనీసం 15శాతానికి తగ్గకుండా మధ్యంతర భృతి ప్రకటించాల్సిందేనని, పెండింగ్ డీఏలన్నీ ప్రకటించాలని, సీఎం కేసీఆర్ పెన్షనర్లకు ఇచ్చిన హామీల ప్రకారం ఏపీ ప్రభుత్వం ఇచ్చినట్లు 398స్పెషల్ టీచర్ల సర్వీసు కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లను ఇస్తూ పెన్షన్ బెనిఫిటన్స్ మంజూరు చేయాలని, ప్రభుత్వ ఖజానా నుంచి పెన్షన్ పొందుతున్న విశ్వవిద్యాలయాలు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ విద్యాసంస్థలు, మార్కెటింగ్‌శాఖ హైదరాబాద్ నగరపాలకసంస్తలోపనిచేసి పెన్షనర్లందరికి అన్ని కార్పోరేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత చికిత్స అందించాలని, కమ్యుటేషన్ నిల్వ చెల్లించాలే కాలాన్ని 15సంవత్సరాలనుంచి 12సంవత్సరాలకు కుదించాలని, పెన్షనర్స్ భవన్ నిర్మించి పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, పెన్షనర్లకు కూడా తెలంగాణ ప్రోత్సాహక ఇంక్రిమెంట్ ఇవ్వాలని యావత్ పెన్షనర్లందరూ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారన్నారు. లేనిపక్షంలో ఉద్యోగుల తరుపున కాంగ్రెస్‌పార్టీ ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.

## పాలకుర్తి వార్త

# ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లాస్థాయిలో జిల్లా సంక్షేమ అధికారి జట్టి జయంతి అధ్యక్షతన స్థానిక విజయ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జాతీయ వయోవృద్ధుల వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ సుహాసిని, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఆర్డీవో మురళీకృష్ణ, టీపీఆర్‌పీఏ జిల్లా అధ్యక్షుడు ఎర్రోజు రామస్వామి, జీఆర్‌టీపీఏ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2007సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం వయోవృద్ధులకు ఒక చట్టం తెచ్చిందని, మన ప్రభుత్వం కూడా అమలు చేయుటకు జిల్లా డివిజన్ పరిధిలో ఉన్న అధికారులకు ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి సమస్యలు వచ్చిన వృద్దులకు తీర్పులు వెలువరించచున్నదన్నారు. అడిషనల్ కలెక్టర్ సుహాసిని మాట్లాడుతూ కోరిన విధంగా జనగామ పరిధిలో 500గజాల స్థలం ల్యాండ్ అక్విషన్‌లో కేటాయించుటకు తనవంతుగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఆర్డీవో మురళీ కృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు, పిల్లల మధ్యలో వచ్చిన తగాదాలు పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వయోవృద్ధులను,సీనియర్ సిటిజన్లను సన్మానించారు. సన్మానించిన కార్యక్రమంలో.రామస్వామి, సరాబ్ వీరన్న, అంబటి రాజయ్య, గాదె క్యాథరిన్, జీఎస్.మల్లారెడ్డి, యాదవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పి.లక్ష్మయ్య, ఎ.బాలయ్య, జనార్దన్‌రెడ్డి తదితరులు ఉండగా, కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో రాజు, డీసీపీవో విజయలక్ష్మి, ప్రసాద్ పాల్గొన్నారు.

# రైతుసంఘం జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదంకై నిధి సేకరణ

*పాలకుర్తి, అక్టోబరు 4 ప్రభాతవార్త :*

తెలంగాణ రైతుసంఘం జనగామ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మండలకేంద్రంలో ఈనెల 7,8తేదీలలో నిర్వహించే ఈ శిక్షణ తరగతులు జయప్రదంపై తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలో నిధి సేకరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆర్.సోమయ్య మాచర్ల సారయ్య చిట్యాల సోమన్న హాజరై మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ సబ 1936సంవత్సరంలో ఏర్పడిందని అఖిల భారత కిసాన్ సభకు అనుబంధంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రైతుసంఘం పనిచేస్తుందని ఈ తరుణంలో జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన కార్యకర్తలను గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు రాజకీయ శిక్షణ తరగతులు రెండురోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలు స్వతంత్ర ఉద్యమానికి పుచ్చుకునే బీజేపీ రైతు వ్యతిరేక నల్లచట్టాలపై పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టేందుకు కార్యాచరణ చేపట్టన్నుట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో శ్రీలత, రాజు, రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

*దేవరుప్పుల, అక్టోబరు 4 ప్రభాతవార్త :*

మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికిచెందిన మరాటి సోమయ్య మృతిచెందగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మరాటి సోమయ్య భౌతికదేహాన్ని సందర్శించి పూలమాలవేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో చింతరవి, సుడిగెల హనుమంతు, ఎల్లబోయిన గిరియాదవ్, తాళ్లపల్లి మహేష్, చింత సోమయ్య, తిరుమలేష్, చింత పరుశరాములు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మిత్రుడికి ఆర్థిక సహాయం

చిట్యాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మిత్రుడు చిలుముల రాజేష్ సహచరులు రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మండలకేంద్రానికి చెందిన రాజేష్ గత కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా 2006బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు చందాల రూపంలో రూ.20వేలు జమ చేసి బాధిత మిత్రుడికి అందజేశారు. కార్యక్రమంలో చింతల మహేందర్, మురహరి భానుచందర్, పాసిగంటి మహేందర్, జెట్టి తిరుపతి, గుండా తిరుపతి, శ్రీపతి రమేష్, ఉయ్యాల రమేష్, కోడెల నరేష్, కర్నే కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్ర చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చిట్యాల ముదిరాజ్ నాయకులు

చిట్యాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త



చిట్యాల మండలకేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి చిత్రపటానికి చిట్యాల ముదిరాజ్ నాయకులు పాలాభిషేకం చేశారు. ముదిరాజ్ కులస్తులను గుర్తించి జిల్లా కేంద్రంలో 30గుంటల భూమిని, రూ.10లక్షలను కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించినందుకు హర్షిస్తూ క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు సాద మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రాజమొగిలి, చిట్యాల మండల అధ్యక్షుడు పుట్ట మొగిలి, వివిధ గ్రామాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రమేష్, రఘు, స్వామి, చంద్రయ్య, రాజు, రాయమల్లు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన జడ్పీటీసీ సాగర్

చిట్యాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా ఆడపడుచులకు అందిస్తున్న బతుకమ్మ చీరలను ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్,, తాసిల్దార్ సుమన్‌లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం హిందువులతో పాటు, ముస్లిం, క్రైస్తవ మతాల పండుగలకు కానుకగా బట్టలను పంపిణీ చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ మడికొండ రవీందర్ రావు, ఎంపిడిఓ రామయ్య, ఎంపిటీసీ కటుకూరి పద్మ-నరేందర్, మార్కెట్ డైరెక్టర్ చిలుముల వసంత-రమణాచారి, సర్పంచ్ పూర్ణచంద్రా రావు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాలకు మేలు

పాలకుర్తి, అక్టోబరు 4 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్నివర్గాలకు మేలుజరిగిందని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొండాపురం పెద్దతండాలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రాచరిక పాలన కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపు ఖాయమని ఆమె అన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ కొండాపురం సర్పంచ్ మంగ శ్రీశైలం వెంకటమ్మ, వత్యానాయక్, రాందన్‌నాయక్, బిచ్చు, జోగ్యా, బిక్కోజి, అంజమ్మ, తిరుపతి, కత్తుల కొమురయ్య, హరియా, శ్రీను తదితరులు చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, అనుబంధ సంఘాల అధ్యక్షులు భాస్కర్‌నాయక్, గాదెపాక భాస్కర్, ఐలేష్ యాదవ్, గ్రామాల పార్టీ అధ్యక్షులు లావుడ్య బాల్‌జీ, మంగ అంజయ్య, బానోతు రమేష్‌నాయక్, సోమ శ్రీకాంత్, గడ్డం బాబు దేవేందర్ పాల్గొన్నారు.

## అధిక సాంద్రత ప్రతి సాగుపై రైతుశిక్షణ

తరిగొప్పుల, అక్టోబరు 4 ప్రభాతవార్త :



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం భువనగిరి, కేంద్రీయ ప్రత్తి పరిశోధన కేంద్రం నాగపూర్ శాస్త్రవేత్తలచే మండలకేంద్రంలోని స్థానిక రైతువేదిక భవనంలో అధిక సాంద్రత ప్రత్తిసాగు పద్ధతిపై బుధవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ అధిక సాంద్రత ప్రత్తి సాగు గురించి పత్తి పంటలో యాజమాన్య పద్ధతి, పత్తిపంటలో గులాబీరంగు పురుగు ఉధృతిని తగ్గించుకునే పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు లింగాకర్షణ బుట్టలు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దామెర ప్రభుదాస్, అక్కరాజుపల్లి గ్రామసర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్, శాస్త్రవేత్తలు మమత, అనిల్‌కుమార్, రాంప్రసాద్, మణివన్నన్, మధు, శేకర్, ఏఈవోలు జయశ్రీ, ప్రశాంత్, రేష్మ, రైతులు పాల్గొన్నారు.

## వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు

జాలూరుపాడు, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:



అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాను సారం జూలూరుపాడు అటవీశాఖ ఉదయం జూలూరుపాడు ఉన్నత పాఠశాల విద్యార్థు లు, ఉపాధ్యాయులు, అటవీ సిబ్బందిచే పాఠశాల నుంచి మెయిన్‌రోడ్, చంద్రుగొండ క్రాస్‌రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారం ఏర్పాటు చేసి తదుపరి ర్యాలీ స్థానిక అటవీశాఖ కార్యాలయం వరకు నిర్వహించి అక్కడ ముగించడం జరిగింది. తదుపరి మధ్యాహ్నం గుండెపుడి ఉన్నత పాఠశాల విద్యార్థులను బస్సు ద్వారా కనకగిరి రిజర్వు ఫారెస్టునకు తీసుకెళ్లి అక్కడ గుండెపుడి బీట్‌లో ప్లాంటేషన్, సహజ అటవీ, అటవీ జంతువుల అభివృద్ధికై అక్కడ చేసిన నీటి కుంటలు, చలమలు గడ్డి మైదానాలు వాటర్ సాసర్ పిట్స్, మెడిసినల్ ప్లాంటేషన్లను ప్రత్యక్షంగా చూపించి వారికి వన్యప్రాణులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌వోలు ధనలక్ష్మీ, లక్ష్మీనర్సు, ఎఫ్‌బీవోలు నర్సింహారావు, జే.కిషన్, డి.కిషన్, చింతా వెంకటేశ్వర్లు, రహీం, హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను నీరుకార్చుతున్న తెలంగాణ ప్రభుత్వం

### ఆయుష్మాన్ భారత్‌కు ఆరోగ్యశ్రీ అంటగట్టడం సరికాదు

### ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

### బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి

భూపాలపల్లి, అక్టోబర్04, ప్రభాతవార్త




రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతుందని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్ అధ్యక్షతన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను వెచ్చించి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు పరుస్తుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆ పథకాలను నీరు కారుస్తూ పథకాల పేరు మార్చుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం కేంద్రం ఆయుష్మాన్ భారత్‌ను ప్రవేశపెట్టి ఐదు లక్షలతో ప్రతి ఒక్క కుటుంబానికి ఆరోగ్య పథకంను అమలు చేయగా సీఎం కేసిఆర్ ఆరోగ్యశ్రీ పథకం కిందకు తీసుకువచ్చి బొమ్మ వేసుకొని ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో సీఎం పాలన చూస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని, కేంద్రం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాలు రావటం ఖాయమని అన్నారు. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి తన స్వార్థ ప్రయోజనం కోసం పార్టీ మారడని, తన సొంత ఆస్తులను కాపాడుకోవటం కోసం పార్టీ మారరని, నియోజక వర్గంలో ప్రజా సంక్షేమంను విస్మరించి ఎన్నికలు దగ్గర పడగానే వివిధ పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. గణపురం మండలం మైలారం వద్ద ఎంఎల్ఏ ఫామాయిల్ తోటల కోసం భూమిని కేటాయించుకున్నారని, అర్హత కలిగిన పేదలకు మాత్రం ఇండ్ల పంపిణీ చేపట్టడం లేదని అన్నారు. బిఆర్ఎస్ గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి వంటి అనేక హామీలను విస్మరించారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ కో కన్వీనర్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చందుపట్ల రఘునాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, పట్టణ అధ్యక్షులు సామల మధుసూదన్‌రెడ్డి , తుమ్మేటి రాంరెడ్డి, మాచనవేణి రవీందర్, ఆసం సురేష్, వేషాల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూపం పోస్టర్ విడుదల

భూపాలపల్లి, అక్టోబర్04, ప్రభాతవార్త

ఈనెల 7న హైదరాబాద్ అల్లంపూర్‌లో చేపట్టనున్న మాదిగల విశ్వరూపం పాదయాత్ర పోస్టర్‌ను బుధవారం భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొర్నాల రాజేందర్, చిలువేరు పవన్, కల్లపెల్లి కుమార్, మంద కిరణ్, దొర్నాల భార్గవ్, కుమ్మరి అనిల్, చావటి రాకేష్, మహేష్, మధుకర్ పాల్గొన్నారు.




# అభివృద్ధిలో దూసుకుపోతున్న బిఆర్ఎస్



తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ప్రథమస్థానంలో నిలుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లూనావత్ ప్రియాంక, సర్పంచ్ కొడూరు రంగనాయకమ్మ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

*మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త*

సిఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిపదంలో దూసుకపోతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎంపి మాలోతు కవితలు అన్నారు. బుధవారం మండలంలోని సికింద్రబాద్ తండాలో నూతన బ్రాంచ్ పోస్టాఫిస్‌ను ప్రారంభించారు. అనంతరం రూ.20లక్షలతో సికింద్రబాద్‌తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తండాలు, గ్రామాల అభివృద్ధే ద్యేయంగా సిఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. ఆ దిశగానే సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. గత పాలకులు ఎవరు కూడా చేయలేని పనులను సిఎం కేసీఆర్ కేవలం తొమ్మిదేండ్లలోనే చేసి చూపించారన్నారు. రానున్న రోజుల్లో దేశంలోనే



మహబూబాబాద్, తొర్రూరు

## రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయాలి



*మరిపెడ, అక్టోబర్04, ప్రభాతవార్త*

మండలంలోని తానంచెర్ల పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలకు విచ్చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మాట్లాడుతూ ఉదయం 10గంటలకు ధరావత్ తండాలో సిసిరో డ్డు పనుల ప్రారంభం, గంగమ్మదేవి ఆలయం నుండి నేషనల్ హైవే రోడ్డు వరకు ఫార్మేషన్‌రోడ్డును, మూలమర్రి తండాలో పర్మిషన్ రోడ్డు శంకుస్థాపన, 10.45కి తానంచర్ల గ్రామంలో క్రీడాప్రాంగాణాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిగజార్ల శ్వేతాముఖేష్, వెంకన్న, వీరభద్రం, భద్రయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారయత్నం

### -నిందితునిపై ఫొక్సోచట్టం కింద కేసు నమోదు

*డోర్నకల్, అక్టోబర్04,ప్రభాతవార్త*

మైనర్ బాలికపై అత్యాచారయత్నం జరిగిన సంఘటన బుధవారం డోర్నకల్ మండలకేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన మైనర్ బాలిక తన సమీప బంధువుల ఇంట్లో రాత్రి సమయంలో భోజనం చేసి తిరిగి వస్తుండగా మండలకేంద్రానికి చెందిన ఒ మహిళ కౌన్సిలర్ భర్త రమేష్ ఆమెను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన వారు కుటుంబ సభ్యులకు విషయం చెప్పగా వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని బాలికను ఆసుపత్రికి తరలించారు. నిందితుడు రమేష్‌పై ఫొక్సో చట్టం కింద కేసునమోదు చేసినట్లు డోర్నకల్ పోలీసులు తెలిపారు.

## సిఐటియులో చేరిన అంగన్వాడి టీచర్లు



*మహబూబాబాద్, అక్టోబర్04, ప్రభాతవార్త*

మండలంలోని కంబాలపల్లి సెక్టార్ అంగన్వాడీలు బిఆర్‌టియు నుండి సిఐటియులో బుధవారం సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి సిఐటియు కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడిల నిరవదిక సమ్మెతో పోరాటాలు జరుగుతున్న సందర్భంలో మండలంలోని అంగన్వాడీల చేరిక మరింత ఉత్సాహనిస్తుందని, పోరాడే శక్తిని పెంచిందని అన్నారు. అంగన్వాడిల న్యాయపరమైన సమస్యల పరిష్కార సాధనకై ఛలో హైద్రాబాద్ సభకు వెళ్తున్న అంగన్వాడిలను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. సిఐటియులో చేరిన వారిలో స్వరూప, భాగ్యమ్మ, సీతారావమ్మ, స్వరూప, రజిత, ప్రమీల, కళావతి, సుహాసిని, సునిత, రాజ్యలక్ష్మి, నీలిమ, పద్మ, వినోద, స్వరూప, శిరీష, లక్ష్మి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయి: జీఎం

*ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్04, ప్రబాతవార్త:*

క్రీడలు శారీరక,మానసికోల్లాసానికి దోహదం చేయటంతో పాటు వ్యక్తుల మధ్య స్నేహ సంబందాలను పేంపోదిస్తాయని ఇల్లందు ఏరియా సింగరేణి జీఎం జాన్ ఆనంద్ అన్నారు.బుధవారం జేకే సీఆర్ క్లబ్ నందు నిర్వహించిన కంపెని స్ధాయి క్రీడాపోటీలను అయన ప్రారంబించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,పని ఒత్తిడితో నిత్యం సతమతం అవుతున్న కార్మికులకు సంస్ధ అధ్వర్యంలో క్రీడలను నిర్వహించే అనవాయితిసింగరేణిలోనే ఉందన్నారు.ఈ క్రీడల్లో పాల్గొనేందకు అరు రిజీయన్స్ నుంచి వచ్చిన క్రీడాకారలు వరి ప్రతిభను కబర్చి వారి ప్రాంతాలకు పేరుతేవటంతో పాటు అత్యుతమ ప్రతిభనబర్చి కోల్ ఇండియా లో జరిగే క్రీడల్లో సైతం ప్రతిభను కనబర్చి సింగరేణికి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్ధానిక అదికారులు,కార్మిక సంఘ



నాయకులు,క్రిడాకారాలు పాల్గొన్నారు.

## సిటిజన్ యూత్‌పార్లమెంటుకు హథిరాంనాయక్

*గార్ల అక్టోబర్4 ప్రభాతవార్త:*



సిటిజన్ ఇండియా గ్రూపు ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సిటిజన్ యూత్ పార్లమెంటుకు మండల పరిధి అంజనాపురం గ్రామానికి చెందిన గురుకుల పాఠశాలలో ఉపాద్యాయుడిగా పని చేస్తున్న వాంకుడోత్ హథిరాంనాయక్ ఎంపికైనారు. హథిరాంనాయక్ మాట్లాడుతు రాష్ట్రంలో తొలిసారిగా ఈనెల 8, 9, 10 తేదిలలో ఉస్మానియా యూనివర్శిటి వేధికగా సిటిజన్ ఇండియా గ్రూపు ఆద్వర్యంలో సిటిజన్ యూత్ పార్లమెంటుకు ఎంపికైనట్లు ఆయన పెర్కొన్నారు. ఈ సిటిజన్ యూత్‌పార్లమెంటులో దేశానికి సంబందించిన అభివృద్ధి అంశాలు మొదలు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, వైద్యం, సంక్షేమం వంటి అన్నిరంగాలపై సుదీర్ఘంగా చర్చించే కల్పిస్తారన్నారు. సిటిజన్‌యూత్ పార్లమెంటు సమావేశంలో మహిలాబిల్లు ఆమోదంచ కామన్ సివిల్‌కోడ్, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి అంశం, ఆయా రాష్ట్రాల వారిగా నిర్వహించనున్నఈవేధికల ద్వారా దేశవ్యాప్తంగా 543మందిని వచ్చే యేడాది ఫిబ్రవరిలో డిల్లీ వేధికగా నిర్వహించనున్న నేషనల్ యూత్ పార్లమెంటులో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి 17మంది సభ్యులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. హథిరాం నాయక్‌యూత్‌పార్లమెంటుకు ఎంపిక కావడం పట్ల మండల ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# లబ్దిదారులకు చీరల పంపిణి

*ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్04,ప్రబాతవార్త:*

ప్రతి ఏటా బతుకమ్మ పండుగను పురస్కరించుకోని రాష్ట్ర ప్రభుత్వం పంపిణి చేసే చీరలను బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే హరిప్రియలబ్దిదారులకు పంపిణి చేశారు.ఈసందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ,తెలంగాణ ఏర్పాటు జరిగిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ అని మతాలకు సంబందించినపండుగనలకు ప్రత్యేక గుర్తింపు తీసుకోని వచ్చారన్నారు.ముఖ్యంగ తెలంగాణ పెద్ద పండగ బతకమ్మకు ప్రపంచ వ్యాపితంగ గుర్తింపు తీసుకోని వచ్చారన్నారుబతుకమ్మ పండుగను అందరు సంతోషంగ జరుపుకోవాలనే ఉద్దేశ్యంతోనే ప్రతి పేదింటి అడపడుచుకు చీరలను అందిస్తున్నట్లు తెలిపారు.ఇదిఇలా ఉండగగ్రామీణ ప్రాంతంలో ఉన్న యువ



క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి వారికి అవసరమై క్రీడా సామాగ్రీనిఅందించటం నిజంగ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉన్న దూరదృష్టి,గ్రామీణ ప్రాంత యువత అభివృద్ధిపై ఉన్న మక్కువను తెలియజేస్తుందన్నారు.ఇలా అన్నిరంగాల,వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగ పాలన జరిపే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.ఇలాంటి ముఖ్యమంత్రి ఉన్న రాష్ట్ర అభివృద్ధి వ ఢ ం లో ద ూ న క పో త ు ం ద న్నా ర ు . ఈ కార్యాక్రమంల్లో అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు : ఎమ్మెల్యే శంకర్‌నాయక్



నెల్లికుదురు,అక్టోబర్ 4,(ప్రభాతవార్త)
మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్,ఎంపి మాలోతు కవితతో కలిసి శంకుస్థాపనలు చేశారు.అంతకుముందు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌నుండి బారిగా తరలిచ్చిన పార్టీ కార్యకర్తల బైక్‌లు,నాయకుల కార్ల కాన్వాయ్‌లతో హనుమన్‌తండా వరకు నెల్లికుదురు..కేసముద్రం రోడ్డుపై ర్యాలీగా వెళ్తుతూ పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపారు. అనంతరం హనుమాన్ తండాలో రూ.96లక్షలతో ఆర్అండ్‌బి రోడ్డు నుండి చెర్లలక్ష్మి తండ వరకు బిటి రోడ్డుకు, రూ.80లక్షలతో ఆర్అండ్‌బి రోడ్డు నుండి అవుసలి తండ వరకు రోడ్డు,నల్లగుట్ట తండ జిపి నుండి జామతండ జిపి వరకు రూ.1కోటి 20లక్షలు,కాచికల్ జిపి శివారు తండాల లింక్‌రోడ్డు రూ.1కోటి 87లక్షల నిర్మాణపనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిపి ఎర్రబెల్లి మాదవివవీన్‌రావు,రైతు బందు జిల్లా,మండల కోఆర్డినేటర్లు బాలాజీ నాయక్,కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వాణిశ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మెన్లు గుండ వెంకన్న,దేవేందర్‌రావు,తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, సర్పంచ్ నల్లాని నవీన్‌రావు,హనుమాన్ నగర్‌తండ సర్పంచ్‌లు శారద హనుమనాయక్, బిక్కునాయక్,మౌనికశ్రీనివాస్‌లతోపాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మెరుగైన సేవలే తపాల లక్ష్యం

నర్సింహులపేట, అక్టోబర్ 4, (ప్రభాతవార్త)



ప్రజలకు మెరుగైన తపాల సేవలు అందించడమే లక్ష్యమని వరంగల్ తపాలశాఖ డివిజన్ సూపరిన్‌డెంట్ నరసింహ స్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతన సబ్ పోస్టాఫీసును సర్పంచ్ వేముల రజితరెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు తపాలశాఖ అధికారి సైదా నాయక్, వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ బొల్లం రమేష్, ఈఓపిఆర్‌డి సోంమ్లా నాయక్,ఉప సర్పంచ్ కర్ర నాగన్న, ఏపిఓ భూపాల్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీఠ

నెల్లికుదురు, అక్టోబర్ 4, (ప్రభాతవార్త)
తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీఠ వేస్తుందని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని



బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్‌కిట్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కేసిఆర్ మారుమూల గ్రామాలు,తండాల్లో,పట్టణాల్లో ఉన్న క్రీడాకారులను వెలితీయడానికి గ్రామగ్రామాన గ్రామపంచాయతీల్లో క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేయడమే తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎంతవిలువ ఇస్తుందో తెలుస్తుందన్నారు.యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉజ్వల భవిష్యత్ తీర్చిదిద్దుకోవాలని క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవివవీన్‌రావు, స్థానిక సర్పంచ్ యాదగిరిరెడ్డి,ఎంపిటీసి వాణిశ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్,సర్పంచ్ నల్లాని నవీన్‌రావు,శ్రీనివాస్,ఎచ్ అశ్విన్, క్రీడాకారులు అఫ్రోజ్, సాయివర్ధన్,బచ్చు సాయికుమార్, గంగరాజు,రంజిత్,ప్రకాష్,సాయి,జున్ను తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అడ్డుపడుతా అనడం సరికాదు

నర్సింహులపేట, అక్టోబర్ 4, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని జిపి నిధులు పలు అభివృద్ధి పనులకోసం నాలుగు సంవత్సరాల్లో మంజూరైన రూ.1కోటి 80లక్షల నిధులపై తాము సంతకం పెట్టి సహకరిస్తే,నేడు గ్రామాభివృద్ధికి అడ్డుకుంటున్నాడని సర్పంచ్ రజితరెడ్డి నాపై ఆరోపనలు చేయడం సరైందికాదని ఉప సర్పంచ్ కర్ర నాగన్న ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్, వెలుగు కార్యాలయం వెళ్ళు రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటంతో గంగాయ కుంటలో ఏర్పాటు చేసె పల్లెప్రకృతి వనం వలన ఉపయోగం లేకపోవడంతో పాటు కుంటకు నష్టం వాటిల్లే పరిస్థితి ఉన్నందున అడ్డుకోవడం జరిగిందని,కేవలం ఎస్సీ హాస్టల్ ముందు నిర్మాణం చేపట్టె పనులపై రూ.1లక్ష 5వేల చెక్కుపై సంతకం పెట్టకుంటే అడ్డుకుంటున్నాడనడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండి మదర్,నాయకులు అల్వాల నవీన్,మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్, రైతు బందు కోఆర్డినేటర్ ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

తొర్రూరు రూరల్, అక్టోబర్04, (ప్రభాతవార్త)



బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఆపద సమయంలో పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో స్వర్గం రామ్మూర్తి కుమారుడు అఖిల్, వేల్పుగొండ రాములు మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి దయాకర్‌రావు ఆ గ్రామానికి వెళ్లి ఇరు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఎవరుకూడా అధైర్యపడొద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. మంత్రి వెంట మండలపార్టీ అధ్యక్షుడు సీతారాములు, జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మండల రైతు కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, నాయకులు అంకుష్, సర్పంచ్ బూర్గుల సరోజన వెంకన్న, ఎంపిటిసి వేల్పుగొండ అలివేలు సోమన్న, నాయకులు చంద్రయ్య, గౌతమ్‌రెడ్డి, కిష్టయ్య, కిశోర్, కృష్ణమూర్తి, రామస్వామి, శంకర్, అబ్బాస్, అశోక్, మనోహర్, వేల్పుగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో యాదవుల చేరికలు

నెల్లికుదురు,అక్టోబర్ 4,(ప్రభాతవార్త)



మండల కేంద్రానికి చెందిన యాదవులు పలువురు బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా,చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మంచాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ....ఎమ్మెల్యే శంకర్‌నాయక్ యాదవులకు చేపడుతున్న సంక్షేమపథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నామని,రాబోవు రోజుల్లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు గెలిపించుకోవడానికి కృషిచేస్తామన్నారు.కాగ పార్టీలో చేరిన వారిలో మంచాల వెంకటేశ్వర్లు, చందు లింగయ్య,వెంకన్న,బత్తిపట్ల పండు, వెంకన్న, అనీల్, అశోక్, గుండెబోయిన నాగరాజుతోపాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిపి ఎర్రబెల్లి మాదవివవీన్‌రావు, రైతు బందు జిల్లా,మండల కోఆర్డినేటర్లు బాలాజీ నాయక్, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,స్థానిక సర్పంచ్ యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వాణిశ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్లు గుండ వెంకన్న, దేవేందర్‌రావు,తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్,సర్పంచ్ నల్లాని నవీన్‌రావు, బొజ్యానాయక్, కారెం ప్రశాంత్,నలుగు శ్రీనివాస్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రామశాఖల అధ్యక్షుల నియామకం

నెల్లికుదురు,అక్టోబర్ 4, (ప్రభాతవార్త)
రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతి నాయకులు,కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడెళ్ళ యాదవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్‌గౌడ్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మండలంలోని ఆరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులను ప్రకటించిన వివరాలు ఇలా ఉన్నాయి..1) రాజులకొత్తపెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా దేగల వెంకన్న 2) సీతరాంపురం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా వేల్పుల మల్లయ్య 3) పార్వతమ్మగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా మట్ట యాకుబ్‌రెడ్డి 4) వస్రాం తండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా గుగులోతు రమేష్ 5) వావిలాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా నలమాస బిక్షపతిలను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం

పెద్దవంగర, అక్టోబర్04, (ప్రభాతవార్త)
మండలకేంద్రంలో బుధవారం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా జరిగినట్లు ఎంపిపి ఈదురి రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ పెదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సిఎం కేసీఆర్‌దే అన్నారు. రాష్ట్రంలో షాధీముబారక్, కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు తదితర అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. అనంతరం యువతీ యువకులకు స్పోర్ట్స్ కిట్‌లను ఆయా గ్రామాల సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు అందజేశారు. జెడ్పిటిసి శ్రీరాంజ్యోతిర్మయి, మండల ప్రత్యేక అధికారి సయ్యద్ ఖుర్షిద్, ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిఓ సత్యనారాయణ, ఎంపిటిసిలు ఏదునూరి శ్రీనివాస్, రవీందర్‌నాయక్, ఎర్ర సబిత, అనురాధ, సర్పంచ్‌లు చింతల భాస్కర్, గాజుల శోభ, కేతిరెడ్డి దిపికారెడ్డి, ఆర్ఐ లస్కర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ చట్టాల అమలు కోసం ఉద్యమ కార్యాచరణ

**గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ చట్టాలను, జిఒలను పకడ్బందీగా అమలు చేసేందుకు తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపట్ట బోతున్నామని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈసం సుధాకర్, పడిగె నాగేశ్వ రావులు అన్నారు. ఈమేరకు గూడూరు లో బుధవారం నిర్వహించిన తుడుందెబ్బ సమా వేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు ఏజెన్సీ ప్రాంతాల్లో జిఒనం.3తో పాటు 29 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన జిఒలన్నింటినీ చట్టాలుగా చేసి వాటిని 9వ షెడ్యూలులో చేర్చి రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. ఈమేరకు జిల్లాలోని అన్ని ఆదివాసీ గూడాలలో ఈనెల 7 నుండి చైతన్య యాత్రలు నిర్వహించి ఆదివాసీల సమస్యలపై ఉద్యమానికి ఆదివాసీ యువతను, మహిళలను, నిరుద్యోగులను, ఉద్యోగులను సిద్ధం చేస్తామన్నారు. ఈ యాత్రలు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహిస్తామన్నారు. ఆదివాసీల అస్తిత్వం, సాంస్కృతిక పోరాటాలకు ఆదివాసీ బిడ్డలు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ జిల్లా, మండల అధ్యక్షులు బొలి _ సారయ్య, లింగాల కిరణ్‌కుమార్‌లతో పాటు ఈసం మల్లి ఖార్జున్, తాటి సునీల్, కొట్టెం వజ్జయ్య, కత్తుల నాగేష్, శ్రీను, సారయ్య, సురేష్, నగేష్‌లు పాల్గొన్నారు.



**తుడుందెబ్బ అధ్యక్షుడికి సన్మానం..**

తుడుందెబ్బ గూడూరు మండలశాఖ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన లింగాల కిరణ కుమార్‌కు ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో అభినందనలు తెలుపుతూ శాలువాతో సన్మానించి మెమెంటో అందజేసారు. ఈమేరకు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కొరకు సంఘటిత పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకన్న, ఆర్ పాపయ్య, వెంకన్న, సునీల్, రజితపాల్గొన్నారు.

# వెనుకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**తగూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

తరగతి గదుల్లో వెనకబడి ఉన్న విద్యార్థులను గురి _ంచి వారి విద్యా ప్రగతి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. గూడూరులోని ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సంద ర్భంగా పాఠశాలకు చెందిన వివిధ రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. తొలిమెట్టు కార్యక్రమ



ప్రణాళికతో విద్యాబోధన చేయడం ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను సులువుగా అర్థం చేసుకుంటారన్నారు. ప్రతిరోజు పీరియడ్ ప్లాన్స్‌కు అనుగుణంగా విద్యాబోధనతో పాటు వర్క్‌బుక్ చేయించాల న్నారు. వారంలో ఐదు రోజుల విద్యాబోధన తర్వాత ఆరవ రోజు మూల్యాంకనం తప్పని సరిగా నిర్వహించాలన్నారు. ఎస్ఏఎస్ పరీక్షలు కూడా ఎప్పటికప్పుడు నిర్వహించి మార్కులను రికార్డు చేయాలని సూచించారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన పనులను పూర్తయేలా చూసుకోవా లన్నారు. ఎఎంఒ సందర్శన సమయంలో హెచ్ఎం రాముడు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, జయశ్రీ, యశోద, షైనాబీ, కొండమ్మలు అందుబాటులో ఉన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి



**గంగారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని రేపల్లెవాడ గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం యాద సత్యనారాయణ, మాలె రవిల ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విద్యలో రాణించాలని, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. కాగా నోట్‌బుక్స్ పంపిణీ చేసిన వీరిద్దరికి పాఠశాల ఉపాధ్యాయులు ముడిగ రాంచందర్, జెజ్జరి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**కేసముద్రం, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. రాష్ట్రంలోని ప్రింట్, ఎల క్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికీ ఎలాంటి షరతులు లేకుండా డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వారికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఏ ప్రాతిపదికన మంజూరు చేసారో బహిర్గతం చేయాలన్నారు. గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాలయాపన తగదన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. విద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.

## మాదిగ విశ్వరూప పాదయాత్ర ను విజయవంతం చేయాలి



**కొత్తగూడ అక్టోబర్ 4 ప్రభాతవార్త**

మాదిగల విశ్వరూప పాదయాత్ర ను ఈ నెల 7న విజయవంతం చేయాలని బుధవారం వాల్ పోస్టర్లను ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘా విశ్వరూప వాల్ పోస్టర్లను మండల కేంద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు మిడతపల్లి యాకయ్య మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించుకుంటూ ఎమ్మార్పీఎస్ ఏర్పాటు చేసే ప్రతి సమావేశాల్లో మద్దతు పలికి వర్గీకరణకు కట్టుబడి ఉంటున్నామనే మాటను నిలబెట్టుకోవాలని జులై 08 ప్రధానమంత్రి నరేంద్రమోదీ వరంగల్ పర్యటనలో భాగంగా మందకృష్ణ మాదిగతో భేటి అయి వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి మొన్న జరిగిన అత్యవసర పార్లమెంటు సమావేశాల్లో కూడా ఎస్సీ వర్గీకరణ బిల్లును పెట్టకుండ మరోసారి మాదిగలను మోసం చేసినట్లుగా కనబడింద అని అన్నారు. రెండు రోజుల క్రితం అమిషా తో సమావేశమవ్వగా సానుకూలంగా స్పందించారని ఢిల్లీలో వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని మహాజన నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఈనెల 7న అలంపూరే నుండి నవంబర్ 04 హైదరాబాద్ వరకు మాదిగల విశ్వరూప పాదయాత్ర చుట్టబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా నాయకులు తీగల వీరస్వామి(ప్రేమ్‌సాగర్)తాటియాల వెంకటేష్, విహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు మైసు సమ్మయ్య, మిడతపల్లి రవి, మచ్చ సూరయ్య, రూపిక సమ్మయ్య, ఉపేందర్, బొక్క ప్రకాష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.




## తపాల ఉద్యోగుల డిమాండ్స్ నెరవేర్చాలి

**గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త**



పోస్టల్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా గ్రామీణ ధాక్ సేవక్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ్ ధాక్ సేవక్స్ ఇచ్చిన ఒక రోజు సమ్మె పిలుపులో భాగంగా మండలంలోని తపాలా ఉద్యోగులు బుధవారం స్థానిక సబ్‌పోస్టాఫీస్ వద్ద నిరసన వ్యక్తం చేసారు. ఈమేరకు తమ విధులను బహిష్కరించిన బిపిఎంలు, ఇతర సిబ్బంది గూడూరు పోస్టాఫీస్‌కు చేరుకొని తమ గళం వినిపించారు. 8 గంటల పనితో పాటు పెన్షన్ సహా అన్ని ప్రయోజనాలను ధాక్ సేవక్‌లకు కల్పించాలని, గ్రూప్ ఇన్సురెన్సు మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచాలని, పెయిడ్ లీవులను నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలనే పలు డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేసారు. తపాలా ఉద్యోగులు వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, సూరయ్య, రఘుపతిరావు, వెంకన్న పాల్గొన్నారు.

## గాజులగట్టు వాసికి డాక్టరేట్

**గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త**



మండలంలోని గాజులగట్టు శివారు సోమ్లాతండాకు చెందిన ధర్మసోతు వీరన్నకు ఉస్మానియా విశ్వవిద్యాలయం పిహెచ్‌డి పట్టా ప్రదానం చేసింది. ఉద్యోగరీత్యా ప్రస్తుతం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు. రసాయనశాస్త్ర విభాగంలో 'నోవెల్ సబ్స్టి ట్యూటెడ్ ట్రైయోజోల్ హెటరోసైక్లిక్ సమ్మేళనాల సింథసిస్, క్యారెక్టరైజేషన్, యాంటి క్యాన్సర్, యాంటీ మైక్రోబయోయల్ యాక్టివిటీస్ అండ్ మాలిక్యులర్ డాకింగ్ స్టడీస్ యొక్క పరిశోధన' అనే అంశంపై వీరన్న తన సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించాడు. ఈమేరకు విశ్వవిద్యాలయం తనకు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు వీరన్న తెలిపారు. డాక్టరేట్ పొందిన వీరన్నను గ్రామస్తులు అభినందించారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడికి బెల్లయ్యనాయక్ అభినందన



**గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కత్తి స్వామిని ఎపిసిసి ఆదివాసీ విభాగం వైస్ చైర్మన్, ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపకులు తేజావత్ బెల్లయ్యనాయక్ అభినందించారు. ఈమేరకు బుధవారం చంద్రుగూడెంలోని కత్తి స్వామి ఇంటికి వెళ్లిన బెల్లయ్యనాయక్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు నూనావత్ రమేష్‌నాయక్, బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకుడు హరి పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

**కేసముద్రం రూరల్, అక్టోబర్04, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు ఎక్కడికక్కడ తెగిపోయాయని వెంటనే వాటిని మరమ్మతులుచేయాలని కాట్రపల్లి ఎంపిటిసి గుగులోతు సునితదస్రునాయక్ సంబంధిత అధికారులను కోరారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని అర్పనపల్లి నుండి కాట్రపల్లి, నాగారం ద్వారా గుండెంగ వరకు ఉన్న రోడ్డు గతంలో కురిసిన అకాల వర్షాలకు పాడై పోయాయన్నారు. అట్టిరోడ్డుపై క్వారీలకు సంబంధించి భారీ లోడుతో వాహనాల రాకపోకల వలన రోడ్డుమొత్తం పూర్తిగా అధ్వాన్నంగా మారిందన్నారు. గతంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు ఈ ప్రాంత పర్యటనకు వచ్చిన సందర్భంలో రోడ్డుకు మరమ్మతులు చేయిస్తానని ఇంతవరకు పట్టించుకోలేదన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డును వెంటనే మరమ్మతు చేయించి ప్రయాణికులకు

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**కురవి, అక్టోబర్04, ప్రభాతవార్త**

మండలకేంద్రంతోపాటు సీరోలు మండలంలో డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ రూ.20 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పనిస్తుందని అందులో భాగంగానే డోర్నకల్ నియోజక వర్గంలోని పలు గ్రామాల్లోబిటి రోడ్లు, ఆరోగ్య కేంద్రాలు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగింద న్నారు. మండలంలోని రేకులతండాలో రూ.2కోట్లతో బిటిరోడ్డు, సీరోలు మండల కేంద్రంలో రూ.1.43లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం, బేగావత్ తండాలో రూ.80 లక్షలతో బిటి రోడ్డు, అయ్యగారిపల్లిలో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు, బంచరాయితండలో



బిటి రోడ్డుకు రూ.1.20లక్షలు, రేకులతండాలో రూ.70లక్షలతో బ్రిడ్జి నిర్మాణ పనులు, జగ్య తండాలో బిటిరోడ్డుకు రూ.2.80లక్షలు, లింగ్య తండాలో సిసిరోడ్లకు రూ.50లక్షలు, తులిస్య తండాలో సిసిరోడ్లకు రూ.50లక్షలు, కురవిలో సిసిరోడ్లకు రూ.50లక్షలు, చంద్యా తండాలో బిటిరోడ్లకు రూ.8కోట్లు, తట్టుపల్లిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణానికి రూ.20లక్షలతో అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేసి నట్లు తెలిపారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ చేపట్టె పలు అభి వృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలు మరోసారి కేసీఆర్‌ను ఆద రించడంతో పాటు డోర్నకల్ నియోజక వర్గంలో తనను మరో సారి గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి గుగు లోతు పద్మావతి రవినాయక్, జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి, ఎంపిడివో సరస్వతి, సర్పంచ్‌లు శాంతమ్మ, పద్మ, శరత్, ఆయా గ్రామాల ఎంపిటిసిలు బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, గార్లపాటి వెంకట్‌రెడ్డి, ముండ్ల రమేష్, పలువురు బిఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు తుది ఓటరు జాబితా విడుదల

**ములుగు నియోజవర్గం ఓటర్లు 2,20,886**
**పురుషుల ఓటర్లు 1 లక్ష 8 వేల 588 మంది**
**మహిళల ఓటర్లు 1 లక్ష 12 వేల 277 మంది**
**అత్యధికం ములుగు మండలం 49 వేల 108 ఓటర్లు**
**అత్యల్పం గంగారం మండలం 8 వేల 627 ఓటర్లు**

**ములుగు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో తుది ఓటరు జాబితాను ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం పత్రికలకు విడుదల చేశారు. మొత్తం ఓటర్లు 2 లక్షల, 20 వేల, 886 మంది ఓటర్లు తుది జాబితాలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో 1 లక్ష 8 వేల 588 మంది పురుషుల ఓటర్లు, 1 లక్షా 12 వేల 277 మంది మహిళల ఓటర్లు, 21 మంది ఇతరులు (టిజి) ఉన్నట్లు తెలిపారు. అత్యధికంగా ములుగు మండలం 49 వేల 108 ఓటర్లు ఉండగా, అత్యల్పంగా గంగారం మండలం 8,627 మంది ఓటర్లు ఉన్నారు. ములుగు మండలంలో 23,867 మంది పురుషులు, 25,233 మంది మహిళలు మొత్తం 49,108, వెంకటాపూర్ మండలంలో 15,405 పురుషులు, 15,892 మహిళలు మొత్తం 31,298, గోవిందరావుపేట మండలంలో 11,505 పురుషులు, 12,159 మహిళలు, 23,666,



తాడ్వాయి మండలంలో 8,516 మంది పురుషులు, 8,782 మంది మహిళలు, మొత్తం 17,298, ఏటూరునాగారం మండలంలో 10,901 మంది పురుషులు, 11,468 మంది మహిళలు, మొత్తం 22,374, కన్నాయిగూడెం మండలంలో 4,421 మంది పురుషులు, 4493 మంది మహిళలు, మొత్తం 8,914, మంగపేట మండలంలో 18,501 పురుషులు, 18,530 మహిళలు, మొత్తం 37,034, కొత్తగూడ మండలంలో 11,130 పురుషులు, 11,436 మహిళలు, మొత్తం 22,567, గంగారం మండలంలో 4342 మంది పురుషులు, 4284 మంది మహిళల ఓటర్లు మొత్తం 8627 మంది ఉన్నారు. కాగా 18 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న ఓటర్లు 6 వేల 619 మంది ఉన్నట్లు తెలిపారు.

# కనీ,వినీ ఎరుగని రీతిలో తూర్పులో సంక్షేమ మహాసభ

**మంత్రి కేటిఆర్‌కు ఘన స్వాగతానికి భారీ ఏర్పాట్లు**
**పాల్గొననున్న 60వేల మంది లబ్ధిదారుల కుటుంబాలు**
**తూర్పు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నన్నపునేని**

**పోచమ్మ మైదాన్, అక్టోబర్ 04, ప్రభాతవార్త**

తెలంగాణలోసంక్షేమ సభ అలాగే భారీ బహిరంగ సభ అనగానే గుర్తుకొచ్చేది వరంగల్ తూర్పు నియోజకవర్గం. స్థానిక ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పేరు ఒక్కటే అని నియోజకవర్గం అభివృద్ధి ఎంత గొప్పగా చేస్తున్నాడో అంతే గొప్పగా బిఆర్ఎస్ పార్టీ అందులో తన తల్లిదండ్రుల తర్వాత ఆరాధించే సిఎం కేసిఆర్ ఎలాగో అంతే గొప్పగా తన సోదరుడిలా అక్కున చేర్చుకునే మంత్రి కేటిఆర్ సభకు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లును ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్వయంగా చూసుకుంటున్నారు. ఈనెల 6న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరగనున్న అభివృద్ధి, సంక్షేమ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటి.రామారావు రానున్నట్టు బుధవారం పత్రికా విలేకర్ల సమావేశంలో వరంగల్‌తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. ఈ సభ



జరగనున్న ఖిల్లావరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో బుధవారం ఎమ్మెల్యే నరేందర్ మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

ఇది పూర్తిగా ప్రభుత్వ పరమైనంటువంటి సంక్షేమ సమావేశం, రాష్ట్రంలో కనీ, వినీ ఎరుగని స్థాయిలో వివిధ ప్రభుత్వ పథకాల లబ్దదారుల కుటుంబాలు 15వేల మందితో పాటు వారి కుటుంబాలతో పాటు మిగతా ప్రజలు సుమారు 60వేల మందితో సమావేశం జరగనుంది. ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఎవరూ కని, విని ఎరుగని స్థాయిలో 2200 మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు, 1100 దళితబంధు, 4086 వికలాంగుల పెన్షన్లు, 3000 గృహలక్ష్మి, 786 మంది కల్యాణ లక్ష్మి, 60 షాది ముబారక్, 180 మందికి కుట్టు మిషన్లు పంపిణీ, 381 మంది రైతులకు పంట నష్ట పరిహారాలు, 18 మంది ప్రయివేటు సెక్టార్ ఆర్గనైజర్‌లో ఉన్న వారికి స్థల పంపిణీ చేయడం జరుగుతుంది. తెలంగాణ రాకముందు పరిస్థితులు, వచ్చాక ఈ ప్రాంతాన్ని ఎలా ముందకు తీసుకొచ్చామనే విషయాలను ప్రజల కళ్ల కట్టినట్టు వివరించబోతున్నాం. తెలంగాణ ప్రగతి గురించి సవివరంగా చెప్పడమే ప్రధాన అంశంగా ఈ సమావేశం ఉంటుందన్నారు. సభ కోసం జిల్లా మంత్రి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఛైర్మన్లు, కార్పొరేటర్లు అందరం సంయుక్తంగా సభను విజయవంతం చేద్దామన్నారు. తెలంగాణలో ఎన్నికల శంఖారావం వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచే జరగనుందని కార్యకర్తలు కూడా ఉత్సాహంగా ఉన్నారన్నారు. అందరిని సంప్రదించి, నిరుపేదలు ఎవరో గుర్తించి సంక్షేమ పథకాలను అందజేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలు, అలాగే జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క వర్గాన్ని కేసిఆర్ తమ సంక్షేమ పథకాలతో అక్కున చేర్చుకున్నారన్నారు. నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపే విధంగా వారి కుటుంబాలల్లో మంచి భవిష్యత్ ను కనపడేలా ఆ సంక్షేమ సమావేశం జరుగు తుందన్నారు. ఈ సమావేశానికి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి ఆడబిడ్డలు, ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. శాసన సభ్యునిగా రెండోసారి మీ ముందుకు వస్తున్నానని, ఆ రోజు ఒక నివేదికను తాను చేసిన దానిపై వినిపిస్తానన్నారు. మంత్రి కేటిఆర్‌కు రాష్ట్రంలో ఎక్కడా జరగని ఘనస్వాగతం వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి పలుకుదామన్నారు.

# బతుకమ్మ చీరెల పంపిణి

**మహబూబాబాద్, అక్టోబర్04, ప్రభాతవార్త**



మహబూబాబాద్ జిల్లాలో బుధవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బుధవారం బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. సిఎం కేసీఆర్ పాలనలో మహిళలు అభివృద్ధి చెందార న్నారు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా సిఎం పనిచేస్తున్నారన్నారు. గత పాలకులు మహిళలకు ఏ ఒక్క సంక్షేమపథకాన్ని ప్రవేశపెట్టిన దాఖలాలు లేవన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళలందరు బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి ముచ్చటగా మూడవసారి సిఎం కేసీఆర్‌ను సిఎం చేయాలన్నారు. అనంతరం యువకులకు స్పోర్ట్స్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎం.డి ఫరీద్, కౌన్సిలర్లు, అధికారులు, బారాస నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# తిమ్మరాయునిపహాడ్‌లో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

**చెన్నారావుపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త**



మండలంలోని తిమ్మరాయిడిపహాడ్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు.ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలను ఏకం చేయాలని లక్ష్యంతో గ్రామ సర్పంచ్ కొండవీటి ప్రదీప్ కుమార్‌లు ఏర్పాటు చేసిన కార్యాలయానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రారంభించి వాటిని ఉద్దేశించి మాట్లాడారు.గ్రామంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు కావడం ఎంతో సంతోషమన్నారు.ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తున్న పార్టీ గెలుపుకు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంద కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాల వెంకన్న, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, గ్రామ రైతు కన్వీనర్ కొండవీటి ప్రదీప్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డి మాస్ కుమార్, ఉపసర్పంచ్ పూదట శౌరి రాజు, పుట్టి భాస్కర్, నరిశెట్టి రాజు, గోపయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

**ఖానాపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

మండలం లోని రంగాపురం గ్రామంలో మున్నేరు వాగుపై 7 కోట్లతో బ్రిడ్జిల్లా నిర్మాణా నికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా



వేశంలో ఆయన మాట్లాడుతూ మున్నేరుపై మూడు వారదులును నిర్మిస్తున్నట్లు తెలిపారు.చెన్నారావుపేట, ఖానాపురం మండలాల రైతుల ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చడానికి నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు.రెండు మండలాల కలయికతో ప్రజల రావాణా సులభతరం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ ఛైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, జెడ్పిటిసి బత్తిని స్వప్న, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ కన్వీనర్ వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట నరసయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.